teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 39 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 13 జూలై 2025 | పేజీలు : 08 | వెల ₹5


Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## హైదరాబాద్ నల్సార్ స్నాతకోత్సవం

చట్టపరమైన సంస్కరణలకు సీజేఐ బీఆర్ గవాయ్ పిలుపు

భారత న్యాయ వ్యవస్థలో జాప్యాలపై ఆందోళన వ్యక్తం

గ్రాడ్యుయేట్లకు సమగ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచన






దేశవ్యాప్తంగా 47 కేంద్రాల్లో
## రోజ్‌గార్ మేళా

16వ రోజ్‌గార్ మేళాలో 51 వేల ఉద్యోగాలు

ప్రధాని చేతుల మీదుగా నియామక పత్రాల పంపిణీ

16వ రోజ్‌గార్ మేళా విజయవంతం

.. వివరాలు 2లో



అమెరికాలో కొత్త పార్టీపై
## కేఏ పాల్ హాట్ కామెంట్స్

టెస్లా అధినేత మస్క్‌తో కలిసి పనిచేసే అవకాశం

యెమెన్ నర్సు నిమిష ప్రియకు క్షమాభిక్ష పెట్టాలి

యెమెన్ ప్రధానికి కేఏ పాల్ లేఖ

.. వివరాలు 2లో



## రేవంత్ రెడ్డికి సీఎం పదవి రావడానికి కారణాలు ఇవే..

రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సంచలన వ్యాఖ్యలు

.. వివరాలు 2లో



# తెలంగాణలో కల్తీ కల్లుపై ఎక్సైజ్ శాఖ కొరడా

- రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న దాడులు
- అక్రమ కల్లు కంపౌండ్‌లు సీజ్
- భారీగా స్వాధీనం చేసుకున్న అధికారులు

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అక్రమ కల్లు తయారీ, కల్తీ కల్లు విక్రయాలను అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ ముమ్మర దాడులు నిర్వహిస్తోంది. గత రెండు రోజులుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కల్లు కంపౌండ్‌లపై ఆకస్మిక తనిఖీలు చేపట్టి, అనుమతులు లేని కల్లు తయారీ కేంద్రాలను సీజ్ చేసింది.

## నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ విద్యారంగం

దేశం విద్యలో 133వ ర్యాంకులో ఉండటం దురదృష్టకరం

విద్యను ఓటర్లుగా మాత్రమే ఉంచాలని భావించడమే కారణం

బాగుచేయడానికి ఉద్యమం అవసరం

పిలుపునిచ్చిన విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి



తెలంగాణ బ్యూరో, జూలై 12 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని పాఠశాల విద్యారంగం మెరుగుపడాలంటే రాష్ట్ర ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాటు వరుసగా బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయించాలని తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి అభిప్రాయపడ్డారు. నాంపల్లిలోని తెలంగాణ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ భవన్‌లో తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మునగాల మణిపాల్ రెడ్డి

మిగతా 2 లో



02

## నగరంలో రెండు రోజులు మద్యం దుకాణాల బంద్

మద్యం ప్రియులకు షాక్

బోనాల నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం

సీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ

సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ హైదరాబాద్‌లలో వర్తింపు

## సీపీగెట్ పరీక్షల తేదీలు ఖరారు

ఆగస్టు 4 నుంచి 11 వరకు పరీక్షలు

యూనివర్సిటీలలో పీజీ ప్రవేశాలకు సీపీగెట్

సీపీగెట్ దరఖాస్తు గడువు పొడిగింపు

మొత్తం 45 సబ్జెక్టులకు పరీక్షలు

ఈ నెల 17 వరకు దరఖాస్తుకు అవకాశం





## రానున్న 24 గంటల్లో తెలంగాణలో భారీ వర్షాలు

పలు జిల్లాల్లో ఉరుములతో కూడిన జల్లులు

30-40 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం

టీఎస్‌డీపీఎస్ వెల్లడి

తెలంగాణ బ్యూరో, జూలై 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రానున్న రానున్న 24 గంటల్లో కొన్ని చోట్ల ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం శనివారం తెలిపింది. ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు,

మిగతా 2 లో



## అంగరంగ వైభవంగా సికింద్రాబాద్ బోనాల ఏర్పాట్లు

ఈ నెల 15 ప్రారంభంకానున్న ఉజ్జయిని మహంకాళి బోనాలు

ఈ మేరకు పకడ్బందీ ఏర్పాట్లు .. సీఎం రేవంత్ రెడ్డి పట్టువస్త్రాల సమర్పణ

సికింద్రాబాద్, జులై 12 (తీన్మార్ న్యూస్): సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఈ నెల 15న (మంగళవారం) వరకు ఘనంగా జరగనుంది. ఈ బోనాల జాతరలో సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు

మిగతా 2 లో

కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం
## బద్నాం చేస్తోంది



మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్

కేసీఆర్‌కు పేరు వస్తుందని నీటిని నిలిపివేస్తున్నారని ఆరోపణ

మోటార్లు ఆపడం వెనుక రాజకీయం

అసెంబ్లీలో చర్చకు సవాల్

హైదరాబాద్, జులై 12 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం అనవసరంగా బద్నాం చేస్తోందని మాజీ మంత్రి

మిగతా 2 లో

## హాట్ టాపిక్‌గా మల్లన్న బీసీ ప్రమాణం

అగ్రవర్ణ పార్టీలు బీసీలకు కిరాయి ఇండ్లే

త్వరలో బీసీ పార్టీ వస్తుందన్న తీన్మార్ మల్లన్న

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ జేఏసీ పోటీ

తీన్మార్ మల్లన్న శపథం

04

అగ్రవర్ణ పార్టీలు బీసీలను ఎప్పటికీ అద్దె ఇంట్లో ఉన్నవారిలానే చూస్తున్నాయని, అతి త్వరలోనే తమ సొంత బీసీ పార్టీ వస్తుందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు గుర్తులు ఉన్నట్లే, త్వరలో బీసీలకు కూడా ఒక గుర్తు వస్తుందని, అప్పుడు బీసీల ఓట్లు బీసీలకేనని ఆయన స్పష్టం చేశారు.





## బస్సు డ్రైవ్ చేస్తూ ఆశ్చర్యపరిచిన మంత్రి కోమటిరెడ్డి

ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

8 కోట్ల రూ. నిర్మించనున్న భవనం

04



## అడవులకు దగ్గర గ్రామాల్లో మంత్రి సీతక్క పర్యటన

అభివృద్ధికి అడుగులు వేస్తున్న ములుగు

స్కూల్ పిల్లలతో మంత్రి, కలెక్టర్, అధికారులు భోజనం

02

# తెలంగాణలో కల్తీ కల్లుపై ఎక్సైజ్ శాఖ కొరడా

హైదరాబాద్, జులై 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అక్రమ కల్లు తయారీ, కల్తీ కల్లు విక్రయాలను అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ ముమ్మర దాడులు నిర్వహిస్తోంది. గత రెండు రోజులుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కల్లు కంపౌండ్‌లపై ఆకస్మిక తనిఖీలు చేపట్టి, అనుమతులు లేని కల్లు తయారీ కేంద్రాలను సీజ్ చేసింది.

**గ్రేటర్ హైదరాబాద్‌లో విస్తృత తనిఖీలు:**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇదివరకే మూడు అక్రమ కల్లు కంపౌండ్‌లపై కేసులు నమోదు చేసిన ఎక్సైజ్ అధికారులు, తాజాగా ముషీరాబాద్‌లో అనుమతులు లేని ఒక కల్లు కంపౌండ్‌ను సీజ్ చేశారు. ఈ దాడుల్లో అక్రమంగా తయారు చేసిన కల్లు, జాగరీ వాష్, ఇతర సామగ్రిని, పలు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

**టాస్క్ ఫోర్స్ బృందాల సమన్వయం:**

స్టేట్ టాస్క్ ఫోర్స్, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ బృందాలు సమన్వయంతో హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, శంషాబాద్ వంటి ప్రాంతాల్లో తనిఖీలను కొనసాగిస్తున్నాయి. కల్తీ కల్లును పూర్తిగా నిర్మూలించే దిశగా ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటోందని అధికారులు తెలిపారు.




# నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ విద్యారంగం



మొదటి పేజీ తరువాయి

అధ్యక్షతన జరిగిన టీటీయూ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రసంగించారు. గత పదేళ్లుగా తెలంగాణ విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, దీనిని బాగుచేయడానికి ఉద్యమం అవసరమని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించినట్లే, రాష్ట్ర విద్యా రంగం అభివృద్ధికి టీటీయూ నాయకత్వం వహించాలని సూచించారు. మన దేశం విద్యలో 133వ ర్యాంకులో ఉండటం దురదృష్టకరమని, కొంతమంది పాలకులు విద్యను అందరికీ అందించకుండా ఓటర్లుగా మాత్రమే ఉంచాలని భావించడమే ఈ దుస్థితికి కారణమని ఆయన పేర్కొన్నారు. విద్యా వ్యవస్థ బాగుపడాలంటే రాజకీయ సంకల్పం అత్యంత కీలకమని, సైన్స్‌కు అధిక ప్రాధాన్యం ఇచ్చి నోబెల్ స్థాయి పరిశోధనలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పాలకులకు సూచించారు.

## పాఠశాల విద్యావ్యవస్థపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
## ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాఠశాల విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఉపాధ్యాయులకు దాదాపు 30 వేల ప్రమోషన్లు, డీఎస్సీ ద్వారా 11 వేల ఉద్యోగాలు కల్పించామని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న పండిట్ల సమస్యను పరిష్కరించి ప్రమోషన్లు కల్పించామని, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న మండల విద్యాధికారి పోస్టులను భర్తీ చేశామని వివరించారు. అన్ని పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం, మౌలిక వసతుల కల్పనకు నిధులు, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి పాఠశాల విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించారని, రాబోయే రోజుల్లో ప్రపంచ స్థాయి పౌరులను తయారుచేయడానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ వ్యవస్థను తీసుకురానున్నట్లు ప్రకటించారు. దీని వల్ల ఇప్పటికే పని చేస్తున్న పాఠశాల విద్యా వ్యవస్థకు నష్టం జరగదని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో ప్రీ ప్రైమరీ విద్యను ప్రాథమిక పాఠశాలల్లోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని, మరోసారి బదిలీలు, ప్రమోషన్లు కల్పించి తద్వారా ఏర్పడే ఖాళీలను భర్తీ చేయడానికి మరో డీఎస్సీని నిర్వహించేందుకు ప్రభుత్వం సంకల్పిస్తోందని అద్దంకి దయాకర్ వెల్లడించారు. ఈ సమావేశంలో టీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలంపల్లి ఆదర్శన్‌రెడ్డి, సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ ఏరుకొండ నరసింహస్వామి, అసోసియేట్ అధ్యక్షులు రమేష్, మోహన్, తెలంగాణలోని 33 జిల్లాలకు చెందిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా 47 కేంద్రాల్లో రోజ్‌గార్ మేళా



న్యూ ఢిల్లీ, జులై 12 (తీన్మార్ న్యూస్): భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ16 వ రోజ్‌గార్ మేళాలో భాగంగా శనివారం ఉదయం 11 గంటలకు 51,000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం, వివిధ సంస్థల ఉద్యోగాలకు జరిగిన పోటీ పరీక్షల్లో ఉద్యోగం సాధించిన వారికి ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా 47 ప్రదేశాల్లో నిర్వహించబడింది. ఈ నియామకాలు రైల్వే, హోం వ్యవహారాల, తపాలా, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, ఆర్థిక సేవలు, కార్మిక %ఉ% ఉపాధి మంత్రిత్వ శాఖ లతో సహా వివిధ విభాగాల్లో జరిగాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి కొత్తగా నియమితులైన యువతను ఉద్దేశించి ప్రసంగించారు. రోజ్‌గార్ మేళా కార్యక్రమం ఉపాధి కల్పనకు ప్రాధాన్యతనిస్తూ యువతకు సాధికారత కల్పించడం, దేశ నిర్మాణంలో వారి పాత్రను పెంపొందించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమం. ఇప్పటివరకు ఈ మేళాల ద్వారా 10 లక్షలకు పైగా నియామక పత్రాలను ఉద్యోగాలు సాధించిన వారికి అందజేశారు. కొత్తగా నియమితులైన వారికి 'కర్మయోగి ప్రారంభ్' ఆన్‌లైన్ శిక్షణా కోర్సు ద్వారా నైపుణ్యాలను మెరుగుపరుచుకునే అవకాశం కూడా అందుబాటులో ఉంది. ఇది iGOT కర్మయోగి పోర్టల్‌లో 400కు పైగా ఈ-లెర్నింగ్ కోర్సులను అందిస్తుంది.

# అమెరికాలో కొత్త పార్టీపై కేఏ పాల్ హాట్ కామెంట్స్

న్యూ ఢిల్లీ, జులై 12 (తీన్మార్ న్యూస్): అమెరికాలో కొత్త పార్టీ పై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కే ఏ పాల్ హాట్ కామెంట్స్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ అమెరికాను కాపాడాలంటే మూడో పార్టీ కావాలని అన్నారు. అమెరికన్ పార్టీ పై అందరి చూపులు ఉన్నాయని తెలిపారు. గతంలోనే అమెరికాలో ఉన్న అందరితో కలిసి కొత్త పార్టీ పెట్టాలని తను ప్రపోజ్ చేసినట్లు గుర్తుకు చేశారు. టెస్లా అధినే ఎలాన్ మస్క్ తో కలిసి పనిచేసే అవకాశాలున్నాయని తెలిపారు. అమెరికాలో మూడో పార్టీ అవసరం ఉందని, మూడో పార్టీ పెట్టి తీరుతామన్నారు. మస్క్ వద్ద డబ్బు ఉంది. నాకు ఫాలోయింగ్ ఉందన్నారు. కానీ ట్రంప్ తో డీల్ కుదిరితే మస్క్ మళ్లీ వెనక్కి వెళ్తాడని వివరించారు. అమెరికాలో నా కొడుకును సిద్ధం చేస్తున్నా అక్కడే పుట్టి పెరిగాడు నా కొడుకు అమెరికాకు ప్రెసిడెంట్ కావాలని కోరిక ఉందని చెప్పుకొచ్చారు.

**కేరళ నర్స్ ప్రియకు క్షమాభిక్ష పెట్టాలి**

కేరళకు చెందిన నర్సు నిమిష ప్రియాను యెమెన్ దేశంలో ఉరికంభం ఎక్కబోతున్న విషయం తెలిసిందే. యెమెన్ దేశస్థుడైన తలాల్ అబ్దో మహదీని 2017 లో హత్య చేసిన కారణంగా ఆమెను అక్కడి చట్టాల ప్రకారం ఉరిశిక్ష విధించారు. ఈ విషయంపై ప్రజా శాంతి పార్టీ అధినేత కేఏపాల్ స్పందించారు. యెమెన్ లో ఇండియన్ నర్స్ నిమిష ప్రియను రక్షించాలని అన్నారు. కేరళ నర్స్ ప్రియకు క్షమాభిక్ష పెట్టాలని యెమెన్ ప్రధానిని కోరుతూ లేఖ రాసినట్లు వెల్లడించారు. జూలై 16 న ఆమెకు మరణ శిక్ష నుంచి తప్పించాలని, ప్రియ ఎన్నో కష్టాలు పడిందని తెలిపారు. యెమెన్ దేశస్తుడైన ప్రియ పార్టనర్ ఆమెకు నరకం చూపించాడని, ఎలా తప్పించుకోవాలో అర్థం కాక, అతన్ని ప్రియ హత్య చేసిందని వెల్లడించారు. ప్రియ చేసిన హత్యను ఖండిస్తున్నా కానీ ప్రియకు క్షమాభిక్ష పెట్టాలని డిమాండ్ చేశారు. ఇందుకు యెమెన్ ప్రెసిడెంట్ కి శాంతి బహుమతి ఇస్తామని, శాంతి బహుమతి కోసం నామినేట్ చేస్తామన్నారు. మహిళలకు ఈ దేశంలోనూ రక్షణ లేదని, ఇక్కడ ఉద్యోగాలు లేక విదేశాలకు వెళ్లి వెట్టి చాకిరి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# రేవంత్ రెడ్డికి సీఎం పదవి రావడానికి కారణాలు ఇవే..

హైదరాబాద్, జులై 12 (తీన్మార్ న్యూస్): రేవంత్ రెడ్డికి సీఎం పదవి రావడానికి కారణాలు ఇవే అంటూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సంచలన వ్యాఖ్యలు చేసారు. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ 64 సీట్లతో ఘన విజయం సాధించిందని, సీఎం అభ్యర్థిగా రేవంత్ ను ప్రకటించినప్పుడు అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించుకున్నామని పేర్కొన్నారు. సీఎం పదవిలోకి వచ్చాక రేవంత్ రెడ్డి దూరదృష్టి, తీసుకునే నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధిస్తోందని, ముఖ్యంగా హైదరాబాద్‌ను గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చేందుకు ఆయన చేస్తున్న కృషిని శ్రీధర్ బాబు ప్రశంసించారు. డిజిటల్ తెలంగాణ మిషన్, రీజనల్ రింగ్ రోడ్, హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-II, మూసీ పునరుద్ధరణ ప్రాజెక్టు వంటి కీలక ప్రాజెక్టులను వేగవంతం చేయడంలో ఆయన నిబద్ధత ప్రశంసనీయం అన్నారు. అలాగే రేవంత్ నాయకత్వంలోని ప్రభుత్వం పారదర్శకత, సమానత్వం, ప్రజల సంక్షేమంపై దృష్టి సారించిందని తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా సికింద్రాబాద్ బోనాల ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

సమర్పించనున్నారు. సోమవారం రంగం (భవిష్యవాణి) కార్యక్రమంతోపాటు అమ్మవారి అంబారీ (ఏనుగు ఊరేగింపు) కూడా జరగనుంది. లక్షలాది భక్తులు హాజరయ్యే ఈ ఆషాఢ మాస ఉత్సవంలో మహిళలు అమ్మవారికి బోనం (మట్టికుండలో వండిన అన్నం, బెల్లం, పసుపు, కుంకుమతో అలంకరించిన సమర్పణ) అర్పిస్తారు. ఈ వేడుకలో భారీ రద్దీని నియంత్రించేందుకు ఆలయం చుట్టూ 2 కిమీ మేర ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. దాదాపు 1,600 మంది పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. 70 సీసీటీవీ కెమెరాలతో నిరంతర నిఘా ఏర్పాట్లు చేసారు. ప్రతీ ఏటా ఈ జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర నుండి ఇసుకవేస్తే రాలనంత మంది భక్తులు హాజరవుతారు.



# అడవులకు దగ్గర గ్రామాల్లో మంత్రి సీతక్క పర్యటన



ములుగు, జులై 12 (తీన్మార్ న్యూస్): అభివృద్ధికి అడుగులు వేస్తూ అడవులకు దగ్గర గ్రామాల్లో మంత్రి సీతక్క పర్యటన చేస్తున్నారు. ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామంలోని వాగుపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిని శనివారం మంత్రి సీతక్క స్వయంగా సందర్శించారు. రూ.15 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనుల పురోగతిని ఆమె దగ్గరుండి పరిశీలించారు. ఇందులో భాగంగా పనుల వేగాన్ని పెంచాలని అధికారులకు కీలక సూచనలు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్ తో కలిసి బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని తిలకించిన మంత్రి, తక్కువ సమయంలో ప్రజలకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే సందర్భంలో, వాగును దాటి ట్రాక్టర్‌పై ప్రయాణించి అవతలి వైపునకు చేరుకున్న మంత్రి సీతక్క, ఇటీవల నిర్మితమైన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ పిల్లలతో కలిసి మంత్రి, కలెక్టర్, అధికారులు భోజనం చేశారు. హోదాని పక్కన పెట్టి, అన్ని ఆటంకాలను అధిగమిస్తూ ములుగు అభివృద్ధిలో ప్రత్యేకతను మంత్రి సీతక్క చాటుకుంటున్నారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం బద్నాం చేస్తోంది

మొదటి పేజీ తరువాయి

హరీష్ రావు మండిపడ్డారు. కేసీఆర్‌కు పేరు వస్తుందనే దురుద్దేశంతోనే కాళేశ్వరం నీటిని నిలిపివేస్తున్నారని ఆయన విమర్శించారు.

**మోటార్లు ఆపడం వెనుక రాజకీయం:**

ప్రస్తుతం వర్షాలకు గోదావరిలో 8 లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయని హరీష్ రావు అన్నారు. మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. మోటార్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయక్ సాగర్ నిండిపోతుందని ఆయన స్పష్టం చేశారు. మేడిగడ్డ కూలిపోతే మోటార్లు, లారీలు ఎలా నడుస్తున్నాయని ప్రశ్నించారు. రంగనాయక్ సాగర్, కొండపోచమ్మ, మల్లన్నసాగర్ కాళేశ్వరంలో భాగం కావా అని నిలదీశారు. ఇవేమీ చూడకుండా కాళేశ్వరం కూలిపోతుందని అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

**అసెంబ్లీలో చర్చకు సవాల్:**

కాళేశ్వరంపై అసెంబ్లీలో చర్చకు సిద్ధంగా ఉన్నామని, తామేం చేశామో, కాంగ్రెస్ పార్టీ ఏం చూసిందో మాట్లాడుకుందామని హరీష్ రావు సవాల్ విసిరారు. రెండు పిల్లర్లకు మరమ్మత్తులు చేస్తే ఆరు నెలల్లో నీళ్లు ఇవ్వవచ్చని ఆయన సూచించారు. తాము ప్రశ్నిస్తేనే కల్వకుర్తి మోటార్లు స్విచ్ ఆన్ చేశారని హరీష్ రావు పేర్కొన్నారు.



# రానున్న 24 గంటల్లో తెలంగాణలో భారీ వర్షాలు

భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, ఎస్. మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయనితెలిపింది. అలాగే రానున్న ఐదు రోజుల్లో తెలంగాణలోని అన్ని జిల్లాల్లోని అక్కడక్కడ గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే రాష్ట్రంలో రాగల ఏడు రోజుల్లో రాష్ట్రంలోని కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అయితే మరి తెలంగాణలో ఆదివారం (జూలై 13) రోజున వాతావరణం ఏ విధంగా ఉండబోతుంది? అనేది ఇప్పుడు తెలుసుకుందాం. ఆదివారం రోజున తెలంగాణలో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని అక్కడక్కడ గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఇదిలాఉంటే, ఈ ఏడాది వర్షకాలంలో ఇప్పటివరకు తెలంగాణలో సాధారణ వర్షపాతమే నమోదైంది. నైరుతి రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు తెలంగాణలో 131.7 మి.మీ. వర్షపాతం నమోదైందని తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ తెలిపింది. అయితే ఈ కాలంలో రాష్ట్ర సాధారణ సగటు వర్షపాతం 140.7 మి.మీ. గా ఉంది.

# నగరంలో రెండు రోజులు మద్యం దుకాణాల బంద్


హైదరాబాద్, జూలై 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర పండగ బోనాలు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని మద్యం ప్రియులకు బిగ్ షాక్ ఇచ్చింది. బోనాల పండుగ సందర్భంగా రెండు రోజుల పాటు వైన్స్ బంద్ కానున్నాయి. ఈ మేరకు సీపీ సీవీ ఆనంద్ ఇటీవల కీలక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 13 తేదీ ఆదివారం ఉదయం 6 గంటల నుంచి 15వ తేదీ ఉదయం 6 గంటల వరకు సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ హైదరాబాద్ ప్రాంతాల్లో వైన్స్, బార్లు బంద్ చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు బోనాల పండుగను వైభవంగా నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో బోనాల పండగ అట్టహాసంగా సాగుతోంది. నెలరోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలతో నగరంలో తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా వాతావరణం ఉంది. గోల్కొండ, లాల్ దర్వాజ, ఉజ్జయిని అమ్మవారి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం వైన్స్ బంద్ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.

# సీపీగెట్ పరీక్షల తేదీలు ఖరారు

తెలంగాణ బ్యూరో, జూలై 12 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని యూనివర్శిటీల పరిధిలో సంప్రదాయ పీజీ కోర్సుల్లో ప్రవేశానికి సీపీగెట్ పరీక్షలు ఆగస్టు 4 వ తేదీ నుంచి 11 వరకు నిర్వహించనున్నట్లు కన్వీనర్ ప్రొ.పాండురంగారెడ్డి తెలిపారు. మొత్తం 45 సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహిస్తామని, ధరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 17 వరకు గడువు ఉందన్నారు. రూ. 500 లేట్ ఫీజుతో ఈ నెల 28 వరకు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పరీక్షలన్నీ ఆన్ లైన్ విధానంలో జరుగుతాయని పేర్కొన్నారు.

# బస్సు డ్రైవ్ చేస్తూ ఆశ్చర్యపరిచిన మంత్రి కోమటిరెడ్డి

నల్గొండ, జులై 12 (తీన్మార్ న్యూస్): మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బస్సు డ్రైవ్ చేస్తూ అందరినీ ఆశ్చర్యపరిచారు. శనివారం నల్గొండ జిల్లాలోని దండంపల్లిలో 8 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సైతం ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి డ్రైవర్ సీటులో కూర్చుకుని కొంతదూరం వరకు బస్సును నడిపారు. అదే బస్సులో పొన్నం ప్రభాకర్, వేముల వీరేశంతో పాటు కొందరు నాయకులు సైతం ఉన్నారు.



# హైదరాబాద్ నల్సార్ స్నాతకోత్సవం

హైదరాబాద్, జులై 12 (తీన్మార్ న్యూస్): భారత న్యాయవ్యవస్థ ప్రత్యేకమైన సవాళ్లను ఎదుర్కొంటోందని, దానిని సరిదిద్దాల్సిన అవసరం ఉందని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) భూషణ్ రామకృష్ణ గవాయ్ అన్నారు. హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 22వ వార్షిక స్నాతకోత్సవంలో శనివారం జరిగిన తన ప్రసంగంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**న్యాయవ్యవస్థలో జాప్యాలు, సవాళ్లు:**

మన న్యాయవ్యవస్థకు దిద్దుబాటు అవసరం ఉన్నప్పటికీ, తన తోటి పౌరులు ఈ సవాళ్లను ఎదుర్కొంటారని తాను ఆశావాదంగా ఉన్నానని సీజేఐ గవాయ్ అన్నారు. దేశం మరియు దాని న్యాయవ్యవస్థ విచారణలలో జాప్యం వంటి ప్రత్యేకమైన సవాళ్లను ఎదుర్కొంటున్నాయని, ఇది కొన్నిసార్లు దశాబ్దాలుగా కొనసాగవచ్చని ఆయన పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో విచారణలో ఉన్న వ్యక్తిగా జైలులో సంవత్సరాలు గడిపిన తర్వాత కూడా ఎవరైనా నిర్దోషిగా తేలారని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.

**గ్రాడ్యుయేట్లకు సీజేఐ సందేశం:**

ఈ స్నాతకోత్సవంలో ఉత్తీర్ణులైన గ్రాడ్యుయేట్లు తమ శక్తి కోసం కాకుండా, సమగ్రత కోసం మార్గదర్శకులను వెతకాలని సీజేఐ గవాయ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మరియు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహ కూడా పాల్గొన్నారు. ఈ స్నాతకోత్సవ కార్యక్రమానికి తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ అధ్యక్షత వహించారు.



# దశ దిన కార్యక్రమంలో నివాళి అర్పించిన బడే నాగజ్యోతి



వెంకటాపూర్, జూలై 12 (తీన్మార్ న్యూస్):లిములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన జడల మహేందర్ అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. శనివారం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, మాజీ రెడ్ కో చైర్మన్ వై. సతీష్ రెడ్డిలు దశ దిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. బిఆర్ఎస్ పార్టీ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆమె అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గై అశోక్ రుద్రమదేవి, సీనియర్ నాయకులు వేములపల్లి బిక్షపతి, మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి, ఆకుతోట చంద్రమౌళి, కోగిల మహేష్, గరిగే రఘు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కళ్ళకు సుధాకర్, సీనియర్ నాయకులు అబ్బ గోపాల్ రెడ్డి, పూరం శెట్టి సంజీవ, నూనె శ్రీను, పసుల మొగిలి, సాదు రాజు, నామాల రమేష్, ఇండ్ల రవి, కల్లపు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చట్ట బద్దతతో రిజర్వేషన్స్ అమలుచేశాకే ఎన్నికలు నిర్వహించాలి

## బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు



నారాయణ పేట్, జూలై 12 (తీన్మార్ న్యూస్): నారాయణ పేట్ జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ భవన్ లో నియోజకవర్గం ముఖ్యనాయకుల సమావేశంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లికృష్ణ యాదవ్ మాట్లాడుతూ బీసీ దళపతి రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణ య్య పోరాట ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ ఎన్ని కలలో బీసీ డిక్లరేషన్ లో బీసీ రిజర్వేషన్ లు పెంచుతామని ప్ర కటించింది తప్పా బీసీల పై ప్రేమ తో కాదని, స్థానిక సంస్థల ఎన్నికలలో కంటి తుడుపు చర్య లా కాకుండా చట్ట బద్ధతతో కూడిన

42శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టబద్ధతలేని ఆర్డినెన్స్ ల ద్వారా బీసీలకు ఒరిగేదేమీ లేదని, గతంలో కేరళ, బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లను పెంచాలని చేసిన ప్రయత్నాన్ని 50% రిజర్వేషన్ల సీలింగ్ విధానానికి వ్యతిరేకమవుతుందని కోర్టులు అడ్డుకున్న సంగతి తెలిసిందే, రిజర్వేషన్లు పెంపును వ్యతిరేకంగా ఎవరైనా కోర్టుకు వెళితే ఎన్నికలు ఆగిపోతాయన్న విషయం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియనిది కాదని అన్నారు. రిజర్వేషన్లు అమలు కాకముందే బీసీ సంక్షేమ శాఖ మంత్రి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకోవడం వెనుక మతలబ్ ఏమిటని ప్రశ్నించారు. అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందిన తర్వాతే పాఠశాలలు ప్రారంభమయ్యాయని విద్యాసంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఎందుకు అమలు చేయలేదని, ప్రభుత్వ అనుసంధానమైన నామినేటెడ్ పోస్టులలో బీసీలకు అవకాశం కల్పించకుండా ఎందుకు అణచివేస్తున్నారని మండిపడ్డారు. మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నంత మాత్రాన రిజర్వేషన్లు అమలు అయినట్లు కాదని, దానికి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని, సంబరాలు మానుకొని చట్టబద్ధతో కూడిన రిజర్వేషన్ల అమలు కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని అధికార పార్టీలో పని చేస్తున్న ప్రజా ప్రతినిధులను మాజీ ప్రజా ప్రతినిధులను, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య నారాయణ పేట్ నియోజకవర్గం అధ్యక్షులు గణేష్ ముదిరాజ్, మద్దూర్ మండలఅధ్యక్షులు వెంకటప్ప, దామరగిద్ద మండల అధ్యక్షులు గజలప్ప, రమేష్, గొడుగు నర్సిములు, వెంకటయ్య, లక్ష్మప్ప, శ్రీనివాస్, రాం పాల్గొన్నారు.

# జిల్లాను సందర్శించి వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు

## వర్షాకాలం వ్యాధులు, కార్యక్రమాలపై సమీక్ష



ములుగు జిల్లా, జూలై, 12 (తీన్మార్ న్యూస్): జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఆరోగ్యము మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్. రవీందర్ నాయక్ ములుగు జిల్లాను సందర్శించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లతో వర్షాకాలంలో వచ్చే వ్యాధులు మరియు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశ ఉద్దేశించి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్. రవీందర్ నాయక్ మాట్లాడుతూ, దోమలను లార్వా స్టేజీలోనే నిర్మూలించాలని ,ఆశా కార్యకర్తలకు ఆంటీ లార్వా నిర్మూలన చర్యల మీద అవగాహనను పెంపొందించాలని, ఇంటింటి సందర్శన ఆశా కార్యకర్తలు చేసేటట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న సూపర్వైజర్స్ పర్యవేక్షించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఆరోగ్య విస్తారణ అధికారులు, సూపర్వైజర్స్ వారి వారి విధిని నిర్వర్తిస్తూ ,ఆరోగ్య కార్యకర్తలకు మరియు ఆశా కార్యకర్తలకు సపోర్టింగ్ సూపర్విజన్ చేయాలని వివరించారు. ఆశా కార్యకర్తలు ఇంటింటి సందర్శించిన కావించినప్పుడు, నీటి నిల్వలు లేకుండా, నీటినిలువలపై మూతలు పెట్టుట, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు వాడాలని మొదలగు విషయాలపై ఇంటి యజమానులకు అవగాహనను కల్పించాలని తెలిపారు. మలేరియా- డెంగ్యూ వ్యాధులు నిర్ధారణ అయినప్పుడు, ఆ గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఫాగింగ్ను తప్పనిసరి చేయాలని, గ్రామాలలోనీ ఆర్ఎంపీ మరియు పీఎం పీస్ అర్హతకు మించి వైద్యము చేయకుండా ట్రీట్మెంట్ ప్రోటోకాల్ను పాటించాలని తెలిపారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కీటక జనిత వ్యాధుల పై ప్రజలకు అవగాహనను కలిగించాలని, మలేరియా డెంగు వ్యాధుల నియంత్రణలో భాగస్వాములు కావాలని కోరారు. సమీక్ష సమావేశం అనంతరం రాష్ట్ర ఆరోగ్యము మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయకులు జిల్లా వైద్యాధిక శాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ చంద్రకాంత్ డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్ , డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు ఏ.యం ఓ దుర్గారావు, డిపి ఏమో సాంబయ్య ఆఫీస్ సూపర్డెంట్ విజయ భాస్కర్ సీనియర్ అసిస్టెంట్ గణేష్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు వెంకట్ రెడ్డి కోశాధికారి వినోద్, సూపర్వైజర్ సురేష్ బాబు డీఈవో కిరణ్ మరియు కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# వివేకానంద రీసెర్చ్ స్కాలర్ హాస్టల్‌లో పారిశుద్ధ్య లోపం

**ప్రశ్నిస్తే.. ఎవరికైనా చెప్పుకో అంటూ సమాధానాలు**

**కేర్‌టేకర్ వైఖరి వల్ల హాస్టల్ వనరులు దుర్వినియోగం**

**దుర్వాసనలు వెదజల్లుతున్నా పట్టించుకోని వైనం**

**కేర్‌టేకర్ వేణు నిర్లక్ష్యంపై విద్యార్థుల ఆవేదన**

**తక్షణ చర్యలకు హాస్టల్ డైరెక్టర్‌కు విద్యార్థుల విజ్ఞప్తి**









హనుమకొండ కేయు, జూలై 12 (తీన్మార్ న్యూస్): కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన వివేకానంద రీసెర్చ్ స్కాలర్ హాస్టల్‌లో కేర్‌టేకర్ వేణు నిర్లక్ష్యం కారణంగా తీవ్రమైన నీటి వృథా, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేర్‌టేకర్ వైఖరి వల్ల హాస్టల్ వనరులు దుర్వినియోగం అవుతున్నాయని, విద్యార్థుల జీవనంపై ప్రతికూల ప్రభావం పడుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. హాస్టల్‌లోని నీటి ట్యాంక్ నుండి నిరంతరం నీరు పొర్లిపోవడంతో పెద్ద ఎత్తున నీరు వృథా అవుతోంది. ఈ విషయాన్ని పలుమార్లు కేర్‌టేకర్ వేణు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఆయన నుండి ఎటువంటి స్పందన లేదని విద్యార్థులు తెలిపారు. కేర్‌టేకర్ తన విధులను నిష్ఠతో నిర్వర్తించకుండా, ప్రాథమిక సమస్యలపై ఉదాసీనంగా ఉండటం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు ఆరోపించారు.

**పారిశుద్ధ్య లోపాలు, నిర్లక్ష్య సమాధానాలు**

నీటి వృథాతో పాటు, హాస్టల్‌లో పారిశుద్ధ్య సమస్యలు కూడా తీవ్రంగా ఉన్నాయని విద్యార్థులు పేర్కొన్నారు. చెత్తబుట్టల్లోని చెత్తను సకాలంలో తొలగించకపోవడంతో అవి దుర్వాసన వెదజల్లుతున్నాయని వాపోయారు. ఎన్నిసార్లు చెప్పినా కేర్‌టేకర్ పట్టించుకోవడం లేదని, విననట్లు నటిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా, వాష్‌బేసిన్లలో నీరు రావడం లేదని ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోయింది. సమస్యలను ప్రశ్నించిన విద్యార్థులను కేర్‌టేకర్ వేణు "సార్‌కి చెప్పుకో, నువ్వు ఎవరికైనా చెప్పుకో" అంటూ దురుసుగా మాట్లాడి బెదిరిస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు.

ఈ పరిణామాలపై హాస్టల్ డైరెక్టర్ తక్షణమే స్పందించి, కేర్‌టేకర్ వేణుపై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. హాస్టల్‌లో మెరుగైన వసతులు, పారిశుద్ధ్య నిర్వహణ కల్పించాలని వారు కోరారు.

# ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం

**పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం**

**మండలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీలో ఎమ్మెల్యే**



సంగెం, జూలై 12 (తీన్మార్ న్యూస్): శనివారం హనుమకొండ జిల్లా సంగెం మండల కేంద్రంలోని రైతు వేదికలో 17వ డివిజన్ మరియు సంగెం మండల పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు15 విడతలుగా సంగెం మండలం లోని 401 మందికి 1కోటి 32 లక్షల 41 వేల 500 రూ ఆర్థిక సహాయాన్ని అందజేశామన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. మూడు పవిత్రమైన కార్యక్రమాలు సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, ఇందిరమ్మ ఇండ్ల ను తీసుకున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. సోషల్ మీడియా ద్వారా బిఆర్ఎస్, బిజెపి నాయకుల అసత్యపు ప్రచారాలను త్రిప్పి కొట్టాలని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈనెల 14వ తేదీన రేషన్ కార్డులను పంపిణీ చేయబోతున్నామని, అర్హులైన ప్రతివారికి రేషన్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా ప్రతి గ్రామానికి ఒక అధికారిని,మండలంలోని భూ విస్తీర్ణం ఆధారంగా సర్వేయర్లను నియమించబోతున్నామన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. రైతులకు సకాలంలో యూరియా అందేలా చర్యలు తీసుకుంటున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 రూ గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, డైట్ చార్జీల పెంపు తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నమన్నారు.

# రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ జెండా ఎగురవేయాలి

**పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం**

**పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి**



గీసుగోండ, జూలై 12 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా గీసుగొండ మండలం కోనాయ మాకుల రైతు వేదిక యందు 15వ, 16వ డివిజన్ మరియు గీసుగొండ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి ద్వారా ఇప్పటివరకు 4030 మంది లబ్ధిదారులకు 27 కోట్ల 63 లక్షల 72 వేల 700 రూపాయలు పంపిణీ చేసామన్నారు. పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుందని, అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఇప్పటివరకు 14 విడతలుగా పంపిణీ చేశామని, గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ వాళ్లు అంటేనే సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి పక్కన పెట్టే వారిని, కాంగ్రెస్ ప్రభుత్వం లో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడా గుర్తించాలని, గత ఉమ్మడి ఆంధ్ర పాలకుల కంటే ఎక్కువగా కల్వకుంట్ల ఫ్యామిలీ దోచుకున్నారన్నారు. టిఆర్ఎస్ నాయకులు బోగస్ మాటలతో నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని, బిఆర్ఎస్ కుటుంబం రాబందుల కుటుంబమని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలన్నారు. సోషల్ మీడియా వేదుక ద్వారా బిఆర్ఎస్, బిజెపి నాయకుల అసత్యపు ప్రచారాలను త్రిప్పి కొట్టాలని అన్నారు.

# చుక్కా రమేష్ కుటుంబానికి కేటీఆర్ ఆర్థికసాయం

**ఆర్థికసాయాన్ని అందజేసిన రెడ్కో మాజీ చైర్మన్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి**

**చుక్కా రమేష్ ది ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యే**



ములుగు, జూలై 12 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా చల్వాయిలో కాంగ్రెస్ సర్కారు వేధింపులకు బలైన చుక్క రమేష్ కుటుంబానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆర్థిక సహాయం అందజేశారు. రెడ్కో మాజీ చైర్మన్ వై. సతీష్ రెడ్డి, ములుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బడే నాగజ్యోతి, ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రావు. శనివారం రోజున చుక్క రమేష్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు డబ్బులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుక్క రమేష్ ది కాంగ్రెస్ ప్రభుత్వ హత్య అని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్లలో జరుగుతున్న అవకతవకలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు పోలీసులను పంపి వేధించారని అన్నారు. అర్హులకు, నిజమైన పేదలకు ఇల్లు రావాలని మాట్లాడినందుకు కాంగ్రెస్ సర్కారు ఆయనపై కక్షగట్టి ప్రాణాలు తీసుకుందని మండిపడ్డారు. ములుగు జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా ఇప్పిస్తూ వారు ఇష్టారాజ్యంగా లంచాలు దండుకునేలా ప్రోత్సహిస్తున్న జిల్లా మంత్రి సీతక్క వసూళ్ల వ్యవహారం బయటపడుతుందని చుక్క రమేష్ పై సర్కారు కక్ష కట్టిందన్నారు. ఈ క్రమంలోనే అక్రమాలు బయటపెట్టిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పైన సీతక్క మనుషులు కాంగ్రెస్ గుండాలు దాడి చేశారన్నారు. ఇలా ములుగులో జరుగుతున్న దారుణాల బయట పడుతుండడంతో సీతక్క తన అధికార బలాన్ని ఉపయోగించి చుక్కా రమేష్ ప్రాణాలు తీసుకున్నారని ఆరోపించారు. కేవలం ములుగులోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా కూడా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలు పెచ్చు మీరిపోతున్నాయని ఆరోపించారు. పేదల నుంచి అడ్డగోలుగా దండుకుంటున్నారని, లేకపోతే ఇల్లు ఇచ్చేది లేదని బెదిరిస్తున్నారని, పట్టాలు ఇచ్చిన తర్వాత కూడా రద్దు చేయిస్తున్నారని వివరించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు, రూ. 50 వేల నుండి లక్ష రూపాయలు లంచం ఇచ్చే వాళ్లకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తున్నారని ఆరోపించారు. దీనిపై ప్రశ్నించిన బీఆర్ఎస్ కార్యకర్తలపై, పేద ప్రజలపై రాష్ట్రవ్యాప్తంగా రేవంత్ రెడ్డి సర్కారు పోలీసులను, కాంగ్రెస్ గూండాలను ఉసిగొలుపుతోందని ఫైర్ అయ్యారు. చుక్కా రమేష్ మరణంపై ఎంక్వయిరీ జరిపించాలని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పోలీసుల వేధింపులతో రమేష్ మరణించారు కాబట్టి ఆయన కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ. 50 లక్షల రూపాయల పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లలో దోపిడీ, అవినీతి అక్రమాలకు కేరాఫ్ గా మారిన ఇందిరమ్మ కమిటీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలను పీల్చి పిప్పి చేసి వారి జేబులు గుల్ల చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. నేరుగా ప్రభుత్వ అధికారులే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు లబ్ధిదారులకు అందించాలని, లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని కోరారు. ఇప్పటివరకు కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ కమిటీల పేరుతో ఎవరెవరి దగ్గర ఎంతెంత వసూలు చేశారో ఒక ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేసి బయటకు తీయాలని డిమాండ్ చేశారు. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు ఇందిరమ్మ కమిటీల పేరుతో తెరలేపిన దోపిడీ రాజ్యానికి ముగింపు పలకకపోతే బీఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పేద ప్రజల పక్షాన తాము నిలిచి లంచగొండి కాంగ్రెస్ ను కోర్టు మెట్లు ఎక్కించే వరకు ఊరుకోబోమని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ సర్కారు పోలీసులను పంపినంత మాత్రాన పేదలు గానీ, బీఆర్ఎస్ కార్యకర్తలు గానీ అధైర్య పడవద్దని, ఆందోళన గురి కావద్దని, వెంటనే బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ను సంప్రదిస్తే వారు తక్షణ న్యాయ సహాయం అందిస్తారని సూచించారు. పేదల కోసం బీఆర్ఎస్ లీగల్ సెల్ పనిచేస్తుందని అన్నారు. తప్పుడు కేసులు పెట్టిన కాంగ్రెస్ నాయకులు, కేసులు ఫైల్ చేసి వేధింపులకు గురి చేస్తున్న పోలీసులకు న్యాయస్థానాల్లో కచ్చితంగా తగిన బుద్ధి చెబుతామని అన్నారు. ఇప్పటికే అనేక కేసుల్లో సర్కారుకు గౌరవ హైకోర్టు మొట్టి కాయలు వేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్కో మాజీ చైర్మన్ వై సతీష్ రెడ్డి, ములుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బడే నాగజ్యోతి, ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రావు, ములుగు జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలికల ఆశా దీపం బాలసదనం

**కలెక్టర్ ప్రత్యేక చొరవతో మారిన బాలసదనం**

**అందమైన పెయింటింగులు, నాణ్యమైన టైల్స్ తో అభివృద్ధి పనులు పూర్తి**

**మెరుగైన భవిష్యత్ కి భరోసా కల్పన**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**






జనగామ జిల్లా, జూలై 12 (తీన్మార్ న్యూస్): బాలికల సంరక్షణకు, వారి ఆనందం కోసం వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. మహిళ, శిశు, సంక్షేమ,వికలాంగుల, వయోవృద్ధుల శాఖ నిర్వహిస్తున్న బాలసదనంలో 30 సీట్లు ఖాళీగా ఉండగా 25 మంది ఆశ్రయం పొందుతున్నారన్నారు. వారందరూ ఒక ఆశ్రమం లో ఉంటున్నట్టు గా కాకుండా ఒక ఇంట్లో ఉన్నట్టు ఫీల్ అయ్యేలా చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. మంచి చదువు, ఆహ్లాద వాతావరణం, భోజనం వీటితో పాటు బాలికల రక్షణ కోసం బాలసదనం లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసామన్నారు. గోడల మీద ఆకర్షనియమైన పెయింటింగ్ పనులు, మెరుగైన ఫ్లోరింగ్, ఇతర అత్యవసర వసతులతో బాలసదనం నవశోభను సంతరించుకుందన్నారు. జిల్లాకు చెందిన అర్హులైన బాలికలు అనగా తల్లిదండ్రులు లేనివారు, నిరాదరణకు గురైన బాలికలు ఇందులో వసతి పొందవచ్చన్నారు. మెరుగైన భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు 5వ తరగతి పూర్తిచేసిన వెంటనే, బాలికలను 6వ తరగతికి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల (KGBV) బడులలో చేర్పించి, వారి విద్యాభ్యాసం నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇది బాలికల ఉన్నత విద్యకు, ఉజ్వల భవిష్యత్తుకు ఒక బలమైన పునాది వేస్తుందన్నారు

## ఆధునిక సౌకర్యాలతో కూడిన వసతులు:

**ఫ్లోరెన్స్, జిల్లా సంక్షేమ అధికారి**

ఇటీవల రూ. 6,50,000/ నిధులను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంజూరు చేయడం వల్ల ప్రభుత్వ బాలికల బాలసదనం (చిల్డ్రన్ హోమ్), ఇప్పుడు బాలికలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన గృహంగా రూపుదిద్దుకుంది. కలెక్టర్ చొరవతో ఇటీవల పూర్తిచేసిన అభివృద్ధి పనుల వల్ల బాలసదనంలోని నివాస వాతావరణం గణనీయంగా మెరుగుపడింది. రంగురంగుల గోడలు, పరిశుభ్రమైన ఫ్లోరింగ్, సురక్షితమైన, రక్షణ వాతావరణం బాలికలకు మరింత ఆహ్లాదకరమైన అనుభూతిని కలిగిస్తున్నాయి. అంతేకాకుండ బాలికల హక్కులు, చట్టాలు, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థపై అవగాహన వంటి ప్రేరణాత్మక సందేశాలతో కూడిన పెయింటింగ్‌లు బాలసదనం ల ఆకర్షనీయంగా కనపడుతున్నాయి. బాలసదనంలో నివాసం, పౌష్టికాహారంతో కూడిన భోజనం, నాణ్యమైన విద్య, వినోదకరమైన కార్యక్రమాలు, మొదలైనవి పూర్తిగా ఉచితంగా కల్పిస్తున్నాం

## దరఖాస్తు చేసుకోవలసిన విధానం:

ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకునే ఆసక్తి గల, అర్హులైన బాలికల తల్లిదండ్రులు/సంరక్షకులు లేదా సంబంధిత వ్యక్తులు తక్షణమే జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాన్ని సంప్రదించి, బాలసదనంలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

మరింత సమాచారం కొరకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాన్ని సందర్శించగలరు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి బాలికా సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము కలెక్టర్ ఆదేశాల మేరకు పనులు విజయవంతంగా పూర్తికావడంతో, ఈ బాలసదనం బాలికలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందిస్తోందని అధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రంగు రంగు పెయింటింగ్ లను చూడడం మేము ఇదే మెదటిసారి అని పెయింటింగ్ లో రాసిన కొటేషన్స్ మాకు బాగా నచ్చాయాని గోడలు ఇప్పుడు ఒక %ుఎ% లా కనిపిస్తున్నాయని బాలికలు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు ఇక్కడి టీచర్లు బాగా చూసుకుంటున్నారని సమయానికి భోజనం, స్నాక్స్ పెడుతున్నారని సొంత బిడ్డ ల్లా చూసుకుంటున్నారనీ ఆశ్రయం పొందుతున్న బాలికలు హర్షం వ్యక్తం చేసారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మానవీయ దృక్పథం ఫలితంగా ఈ బాలసదనం ఇప్పుడు బాలికల ఆశాదీపంగా మారిందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.

# హాట్ టాపిక్‌గా మల్లన్న "బీసీ" ప్రమాణం



సంగారెడ్డి, జులై 12 (తీన్మార్ న్యూస్): అగ్రవర్ణ పార్టీలు బీసీలను ఎప్పటికీ అద్దె ఇంట్లో ఉన్నవారిలానే చూస్తున్నాయని, అతి త్వరలోనే తమ సొంత బీసీ పార్టీ వస్తుందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు గుర్తులు ఉన్నట్లే, త్వరలో బీసీలకు కూడా ఒక గుర్తు వస్తుందని, అప్పుడు బీసీల ఓట్లు బీసీలకేనని ఆయన స్పష్టం చేశారు. శనివారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో జరిగిన బీసీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ జేఏసీ పోటీ:**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ జేఏసీ పోటీ చేయబోతోందని, బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి తమ అభ్యర్థులను గెలిపించుకోవాలని మల్లన్న పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రంలోని బీసీలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బిడ్డల చేయిపట్టుకుని తెలంగాణలో బీసీలం అధికారంలోకి రాబోతున్నామని అన్నారు. 2028లో తెలంగాణ రాష్ట్రానికి బీసీ వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉంటారని ఆయన ప్రకటించారు.

**రేవంత్ రెడ్డిపై మల్లన్న సవాల్:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం బీసీ రిజర్వేషన్లు అనే "బెల్లాన్ని మోచేతికి పెట్టి నాకించే" ప్రయత్నం చేస్తున్నారని తీన్మార్ మల్లన్న విమర్శించారు. బీసీ బిడ్డగా, తమను ఇన్నాళ్లు మోసం చేసిన అగ్రవర్ణ పార్టీలను గోల్కొండ కోట వరకు తరిమి కొట్టకపోతే తన పేరు తీన్మార్ మల్లన్న కాదని సవాల్ విసిరారు.

**జానారెడ్డికి తీన్మార్ మల్లన్న ప్రశ్న:**

బీసీ కులగణనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయంలో జరిగిన మీటింగ్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎగ్గొట్టాలని చర్చ జరిగిందని, ఆ మీటింగ్‌కు తాను కూడా హాజరయ్యానని మల్లన్న వెల్లడించారు. ఈ మాట జానారెడ్డి అన్నారో లేదో తన ఇద్దరు బిడ్డల మీద ఒట్టేసి చెప్పాలని మల్లన్న ప్రశ్నించారు. తాను తన బిడ్డల మీద ఒట్టేస్తానని సవాల్ చేశారు. జానారెడ్డి బీసీ రిజర్వేషన్లు ఎలా ఎగ్గొట్టాలని చూస్తే, తాను మాత్రం "మా రిజర్వేషన్లు ఎట్లా ఎగ్గొడతావ్ బిడ్డా" అని ప్రశ్నిస్తున్నానని అన్నారు.

**బీసీల చైతన్యం, ముదిరాజుల పాత్ర:**

తీన్మార్ మల్లన్న ఒంటరి కాదని, మల్లన్న వెనుక గ్రామ గ్రామాల బీసీ బిడ్డల అండ ఉందని ఆయన అన్నారు. ఈ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ బిడ్డలను వెలివేసిన గ్రామాలు ఉన్నాయని, కానీ ఎక్కడైనా రెడ్లను వెలివేశారా అని ప్రశ్నించారు. అయితే, తీన్మార్ మల్లన్న ఒక్కడే "మీ ఓట్లు మాకు వద్దు" అని వెలివేశాడని చెప్పారు. 30-40 ఏళ్లుగా బీసీ ఉద్యమాల్లో ఈ చర్చ జరగలేదని, తీన్మార్ మల్లన్న బయటకు వచ్చి మాట్లాడటం మొదలుపెట్టగానే తెలంగాణ రాష్ట్రం అంతా కుతకుత ఉడుకుతోందని, బీసీ బిడ్డలంతా చైతన్యవంతమవుతున్నారని తెలిపారు. వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బీసీలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ముదిరాజులు బీసీ ఉద్యమానికి పెద్దన్న పాత్ర వహించాలని సూచించారు. రాష్ట్రంలో బీసీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ల్యాండ్ సీలింగ్ యాక్ట్ తీసుకువచ్చి ప్రతి బీసీ ఇంటికి రెండెకరాల భూమి పట్టా పత్రాన్ని అందివ్వబోతున్నామని ప్రకటించారు. పీవీ నర్సింహారావు తీసుకువచ్చిన ల్యాండ్ సీలింగ్ ఫైల్‌ను మళ్లీ కదిలించబోతున్నామని, పేద వర్గాల ప్రజలకు ఇంటికి రెండెకరాల భూమి పంచే అవకాశం ఉందని వివరించారు.

**కవితపై తీన్మార్ మల్లన్న ప్రశ్నలు:**

బీసీల రిజర్వేషన్లకు జాగృతి అధ్యక్షురాలు కవితకు ఏం సంబంధం అని తీన్మార్ మల్లన్న ప్రశ్నించారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం ఆర్డినెన్స్ ఇస్తామంటే ఎమ్మెల్సీ కవిత రంగులు పూసుకుని సంబరాలు చేసుకుంటోందని, ఆమె తీరు "దున్నపోతు ఈనితే దుడ్డెను కట్టేసినట్లుగా" ఉందని ఎద్దేవా చేశారు. బీసీలకు రిజర్వేషన్లు వస్తే కవితకు ఏం సంబంధం, మీకు బీసీలతో కంచం పొత్తు ఉందా అని ప్రశ్నించారు. బీసీలకు నిజంగానే 42 శాతం రిజర్వేషన్లు వస్తే తమ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బిడ్డలు పండగ చేసుకోవాలి కానీ, "మీరు పండగ చేసుకోవడం ఏంటో మాకు అర్థం కావడం లేదన్నారు." 70 ఏళ్లకు పైగా మమ్మల్ని అణచివేసి, చిత్రహింసలకు గురి చేసి, ఈ భూమ్మీద మీకు కూడే లేదని వెళ్లగొట్టిన మీ జాతి పండగ చేసుకోవడం ఏందో మాకు అర్థం కాలేదన్నారు. కవిత తీరు చూసిన వారంతా నవ్వుకుంటున్నారని, బీసీలకు ఈమెకేం సంబంధం అనుకుంటున్నారని అన్నారు.

**హాట్ టాపిక్‌గా మల్లన్న బీసీ ప్రమాణం:**

ఈ సందర్భంగా సభకు హాజరైన వారితో తీన్మార్ మల్లన్న ప్రమాణం చేయించడం హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణ రాష్ట్రంలో బీసీలమైన మేము మన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సోదరులను కలుపుకుని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ అభ్యర్థి నిలబడితే బీసీ అభ్యర్థికి తప్ప ఓసీ అభ్యర్థికి ఓటు వేయనని, నా సోదరులైన ఎస్సీ, ఎస్టీ రిజర్వుడ్ స్థానాల్లో వారికి మాత్రమే ఓటు వేస్తామని బీసీ తల్లి పాలు తాగిన బిడ్డగా ప్రమాణం చేస్తున్నాను అంటూ సభికుల చేత ప్రమాణం చేయించారు.

# సమాజ సేవలో ఫొరెన్సిక్ వైద్యుల పాత్ర ప్రధానం

**విభాగాదధిపతి డాక్టర్ లక్ష్మణ్ రావు**



హనుమకొండ జిల్లా, జూలై 12 (తీన్మార్ న్యూస్): నేర నిరోధం లోగాని, విచారణలో గాని ఫోరెన్సిక్ నిపుణులు సమాజానికి ఎంతో సహాయకారిగా ఉండి వారి సేవలను అందిస్తారని తెలంగాణ ఫోరెన్సిక్ మెడిసిన్ జనరల్ సెక్రెటరీ మరియు కాకతీయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ లక్ష్మణరావు అన్నారు. కాకతీయ వైద్య కళా శాల ఎన్ఆర్ ఐ భవన్లో రెండు రోజుల రాష్ట్ర స్థాయి సదస్సు ముగింపు ఆదివారం సాయంత్రం జరిగింది. ముగింపు ఉపన్యాసం చేస్తూ డాక్టర్ లక్ష్మణ్ రావు నేరం జరిగిన ప్రదేశం లో ఆధారాల సేకరణ, నేర సంబదీకుల భౌతిక ఆధారాల సేకరణ, కోర్టుల్లో జరిగే విచారణ ప్రక్రియలో సహాయం అందించడం ద్వారా ఫోరెన్సిక్ వైద్యులు తమ సేవలను సమాజానికి అందిస్తారన్నారు. కొన్ని ప్రత్యేక సందర్భాలలో నేరాలను నిరోధించే ప్రక్రియలో కూడా ఈ నిపుణులు తమ సేవలను అందిస్తారని కొనియాడారు. రెండు రోజులపాటు జరిగిన చర్చ సమావేశాల ద్వారా నైపుణ్యాలను పెంచుకున్న వైద్యులు తమ సేవలను మరింతగా అందించాలని పిలుపునిచ్చారు. సదస్సుల్లో కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్య, ఫోరెన్సిక్ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అభిజిత్ సుబేదా, ఉస్మానియా ఆస్పత్రి ఫోరెన్సిక్ వైద్యవిభాగాధిపతి డాక్టర్ శ్రీధరరాచారి, గాంధీ ఆస్పత్రి వైద్య విభాగాధిపతి డాక్టర్ కృపాసింగ్, మేజర్ డాక్టర్ నవీన్, కాకతీయ మెడికల్ కళాశాలతో సహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన ఫోరెన్సిక్ డాక్టర్లు పాల్గొన్నారు. అనంతరం ఫోరెన్సిక్ డాక్టర్ల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.

# అర్హులైన దివ్యంగులు ఋణాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**కోరిన జిల్లా సంక్షేమాధికారి ఫ్లోరెన్స్**

జనగామ జిల్లా, జూలై 12 (తీన్మార్ న్యూస్): అర్హులైన దివ్యాంగులకు ఆర్థిక ప్రోత్సాహక పథకం (ఎకనామికాల్ రిహాబిలిటేషన్ స్కీం) క్రింద ఋణాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మహిళలు, పిల్లలు,దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి ఫ్లోరెన్స్ తెలియజేశారు. సంచాలకులు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, కార్యాలయం ఆదేశాల మేరకు ఋణాలు (లోన్) పొందుటకు అవకాశాలు కల్పించినందున అర్హులైన వారు %స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లో ఈ నెల తేది 14-07-2025 నుండి 31-07-2025 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 100% రాయితీతో 50,000/- వేలు చొప్పున (13) యూనిట్లు, 80% రాయితీతో లక్ష రూపాయల (01) యూనిట్, 70% రెండు లక్షల రూపాయల (01) యూనిట్, 60% రాయితీతో మూడు లక్ష రూపాయల (01) యూనిట్ మంజూరు చేసినట్లు వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొన వలసినదిగా జిల్లా సంక్షేమ అధికారిణి కోరారు.

# గోదావరి వరదలపై ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 12 (తీన్మార్ న్యూస్): గోదావరి నదిలో వరద ప్రవాహం పెరిగే అవకాశం నేపథ్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో శని వారం జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరదల కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. వరద ముప్పు ఉన్న లోతట్టు గ్రామాల జనాభాను ముందుగానే గుర్తించి, తాత్కాలిక నివాస శిబిరాల ఏర్పాటు, తాగునీటి సరఫరా, వైద్య సేవలు, శుభ్రత, విద్యుత్ సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల ప్రాణాలకు ఏమాత్రం హానీ కలగకుండా ఉండేందుకు అన్నివిధాలుగా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాల సహాయాన్ని కోరాలని అధికారులను ఆదేశించారు. పశువుల రక్షణ, పశువులకు అవసరమైన మేత, మందుల లభ్యతను సైతం ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వర్తిస్తుందని తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ అధికారులు ముందస్తుగానే ముంపు గ్రామాలను పరిశీలన చేయాలన్నారు. ముంపుకు గురయ్యే అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని చెప్పారు. అత్యవసర సేవలకు హెలికాప్టర్ సేవలను వినియోగించుకోవడానికి అనుగుణంగా హెలిపాడ్లు ఏర్పాటు చేయాలని రహదారులు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో గర్భిణీ మహిళలు ఇబ్బందులు పడకుండా ముందస్తు జాబితాను సిద్ధం చేసి సమీప ఆసుపత్రిలో చేర్పించు విధంగా చర్యలు తీసుకోవాలని, 108 అంబులెన్సు అందుబాటులో ఉంచాలని, ప్రమాదం జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలు, ప్రాథమిక వైద్యంపై సిబ్బందికి శిక్షణ నిర్వహించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. వాగులు, వంకలు పొంగిపొర్లుతుంటాయని ప్రజలు దాటే ప్రయత్నం చేయకుండా భారీ గేడింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే గోదావరి వరదలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా ప్రణాళికలు చేపట్టాలని అన్ని శాఖల అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, లోకల్ బాడీస్ అదన కలెక్టర్ విద్యా చందన, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ఎస్ ఇ శ్రీనివాస్ రెడ్డి, ఎన్పీడీసీఎల్ మహేందర్, ఆర్ అండ్ బి ఈ ఈ రమణారావు, డిఎంహెచ్వో జయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సంజీవరావు, కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, కలెక్టరేట్ ఓ ఎస్ డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్స్ ప్రవేశాల కొరకు ఎంపికలు

మహబూబాబాద్ జిల్లా, జులై 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారిచే నిర్వహించబడుతున్న గచ్చిబౌలి స్టేడియం మరియు ఎల్. బి. స్టేడియం స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్స్ నందు 2025-26 సం. నకు గాను ప్రవేశాల కొరకై ఎంపికలు నిర్వహించబడుచున్నాయి. గచ్చిబౌలి స్టేడియం నందు హాకి అకాడమికి బాలురు 24, బాలికలు 24 %ః% అథ్లెటిక్స్ అకాడమీకి బాలురు 15, బాలికలు 15 మరియు ఎల్. బి. స్టేడియంనందు హ్యాండ్ బాల్ అకాడమీకి బాలురు 14 %ః% ఫుట్ బాల్ అకాడమీకి బాలురు 24 ప్రవేశాల కొరకు 15-07-2025,16-07-2025 తేదీలలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ గచ్చిబౌలి మరియు ఎల్. బి. స్టేడియం నందు హాజరు కాగలరు. ఈ ప్రవేశాలలో పాల్గొనే అభ్యర్థులు క్రింద సూచించబడిన నియమ నిబంధనలు అనుసరించి మరియు క్రింద తెలిపిన ధృవపత్రాలతో హాజరు కాగలరని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఓలేటి జ్యోతి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

**నియమ నిబంధనలు :**

1. 12 నుండి 16 సంవత్సరాలు కలిగి ఉండవలెను.
2. తెలంగాణ క్రీడాకారులై ఉండవలెను.
3. NSF సబ్ జూనియర్ నేషనల్, SGFI నేషనల్స్ మరియు స్టేట్ అసోసియేషన్ వారు నిర్వహించే స్టేట్ లెవెల్ ఛాంపియన్ షిప్ లలో పాల్గొన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

**ధ్రువీకరణ పత్రములు:**

1. క్రీడల్లో పాల్గొన్న మరియు విజయం సాధించిన ధ్రువీకరణ పత్రము.
2. స్టడీ సర్టిఫికెట్ స్కూలు/ కాలేజీ నుండి పొందినది.
3. జనన ధ్రువీకరణ పత్రము MRO నుండి కానీ మున్సిపల్ కార్పొరేషన్ నుండి గాని పొందినది.
4. ప్రస్తుతము దిగిన పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్ 10
5. ఆధార్ కార్డు లేదా ఏదయినా నివాస ధ్రువీకరణ పత్రం.

# సెకన్ పాటు ఆగిపోయిన ఇంధన స్విచ్‌లు

ప్రమాదం వెనక
ఎలాంటి కుట్రకోణం లేదు
పక్షి ఢీ కొన్న ఆనవాళ్లు అసలే లేవు
ఎయిరిండియా ప్రమాదంపై 15
పేజీల ప్రాథమిక నివేదిక



**న్యూఢిల్లీ :** అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం పై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదిక విడుదల చేసింది. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఈ ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. పక్షి ఢీకొన్న ఆనవాళ్లు కూడా కన్పించలేదని నివేదికలో తెలిపింది. 'విమానం ప్రయాణించిన మార్గానికి సమీపంలో పక్షులు ఎగరలేదు. పక్షి ఢీ కొన్న ఆనవాళ్లు కూడా గుర్తించలేదు. వాతావరణ సంబంధిత సమస్యలు కూడా లేవు. ఆకాశం కూడా క్లియర్‌గా ఉంది. విజిబిలిటీ బాగుంది. గాలి స్వల్పంగా వీస్తోందని తెలిపింది. అంతేకాదు, ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. విమానంపై దాడి జరిగినట్లు- చెప్పేందుకు ఎలాంటి ఆధారాలూ కనిపించలేదని వివరించింది. జూన్ 12న మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787-8 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో 270 మంది మరణించారు. దుర్ఘటన జరిగి శనివారానికి సరిగ్గా నెల రోజులైంది. దీంతో ఇవాళ తెల్లవారుజామున ఈ ప్రమాద ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదిక

విడుదల చేసింది. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. పైలట్ ఎందుకు స్విచ్ ఆఫ్ చేసినట్లు- మరో పైలట్‌ను ప్రశ్నించాడని, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చాడని నివేదికలో పేర్కొంది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని తెలిపింది. తర్వాత పైలట్లు మేడేకాల్ ఇచ్చారని, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని వెల్లడించింది. ఈలోపే విమానం కూలిపోయిం దని పేర్కొంది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ తెలిపింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు నివేదికలో తెలిపింది. ప్రమాదానికి ముందు విమానం కేవలం 32 సెకన్ల పాటు గాల్లో ఉన్నట్లు- వెల్లడించింది. రన్‌వేకు కేవలం 0.9 నాటికల్ మైళ్ల దూరంలోని ఓ హాస్టల్ భవంతిపై విమానం కూలిపోయిందని నివేదిక వివరించింది. ఇంజిన్లు శక్తిని కోల్పోయిన తర్వాత ర్యామ్ ఎయిర్ టర్బైన్‌ను యాక్టివేట్ చేసినట్లు గుర్తించారు. ఇది యాక్టివేట్ అయినట్లు సీసీటీవీ దృశ్యాల్లో కన్పించిందని ఏఏఐబీ తమ నివేదికలో వెల్లడించింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదన్న ఏఏఐబీ, ఈలోపే విమానం కూలిపోయిందని వివరణ ఇచ్చింది. ప్రమాదానికి సంబంధించిన ఫొటోలు, వీడియోల పరిశీలన పూర్తి చేసినట్లు చెప్పింది. విమానానికి సంబంధించి రెండు ఇంజిన్లను వెలికితీసినట్లు-, తదుపరి పరీక్షలకు కాంపోనెంట్స్‌ను గుర్తించామని పేర్కొంది. ఇంజిన్లను భద్రపరిచినట్లు తెలిపింది. ప్రమాదానికి ముందు ఇంధనం, బరువు సైతం పరిమితుల్లోనే ఉన్నాయని, విమానంలో ప్రమాదకరమైన వస్తువులు ఏమీ లేవని తన నివేదికలో స్పష్టం చేసింది. విమానంలో ఇంధనం కూడా స్వచ్ఛంగానే ఉందని, కలుషితమైన ఆనవాళ్లు లేవని తెలిపింది.

## విమాన ప్రమాదంపై ఇప్పుడే నిర్ణయం తగదు

### తుది నివేదిక వచ్చిన తరవాతనే పూర్తి అవగాహన

### మీడియాతో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**విశాఖపట్టణం :** అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ఇచ్చిన ప్రాథమిక నివేదికపై కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. విమాన ప్రమాదంపై అప్పుడే ఒక నిర్ణయానికి రావొద్దని విశాఖపట్నంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ అన్నారు. తుది నివేదిక వచ్చేవరకు వేచి చూడాలని సూచించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు-, సిబ్బంది మన దగ్గర ఉన్నారు. వారు పౌర విమానయానానికి వెన్నెముక వంటివారు. ఈ రంగానికి వారే ప్రధాన వనరులు. వారి సంక్షేమం, శ్రేయస్సు కోసం మా ప్రభుత్వం పనిచేస్తుంది. ఇలాంటి సమయంలో ఎలాంటి నిర్ధరణకు రాకుండా తుది నివేదిక కోసం వేచిచూద్దామని తెలిపారు. గత నెలలో జరిగిన అహ్మదాబాద్-లండన్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో నివేదిక ప్రాథమిక నివేదికను వెల్లడించింది. ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు ఆఫ్ కావడంతో, ఇంజన్లకు ఇంధన సరఫరా నిలిచిపోయినట్లు తేలింది. అయితే, ఇలా ఎందుకు జరిగిందనే దానిపై మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉంది. ఈ నివేదికపై పౌరవిమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు శనివారం స్పందించారు. దీనిపై మనం ఇప్పుడే ఏలాంటి నిర్ధారణకు రాకూడదని చెప్పారు. మనకు ప్రపంచంలోనే అత్యుత్తమ పైలట్లు-, సిబ్బంది ఉన్నారని తాను నమ్ముతున్నానని, దేశంలో పైలట్లు, సిబ్బంది చేస్తున్న అన్ని ప్రయత్నాలను అభినందిస్తున్నానని చెప్పారు. వారే పౌర విమానయానానికి వెన్నెముక అని చెప్పారు. కాబట్టి మనం ఇప్పుడే ఏ నిర్ణయానికి రాకుండా, తుది నివేదిక కోసం వేచి చూద్దామని విలేకరులతో అన్నారు.

## విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదిక

### విచారణకు పూర్తిగా సహకరిస్తామన్న బోయింగ్

**న్యూఢిల్లీ :** అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదిక విడుదల చేసిన క్రమంలో బోయింగ్ సంస్థ స్పందించింది. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఈ నివేదికపై బోయింగ్ సంస్థ స్పందించింది. విచారణకు తాము పూర్తిగా సహకరిస్తామని పేర్కొంది. అంతేకాదు బాధితులకు అండగా ఉంటామని వెల్లడించింది. 'ఎయిర్ ఇండియా విమానం-171 ప్రమాదంలో మరణించిన ప్రయాణికులు, సిబ్బంది చుట్టూనే మా ఆలోచనలు తిరుగుతున్నాయి. దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ప్రొటోకాల్ ప్రకారం.. ఏఐ-171కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఏఏఐబీకి అందించేందుకు సిద్ధంగా ఉన్నాం' అని పేర్కొంది. ఈ మేరకు బోయింగ్ ఓ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు- ఆగిపోయినట్లు- వెల్లడించింది. పైలట్ ఎందుకు స్విచ్ ఆఫ్ చేసినట్లు- మరో పైలట్‌ను ప్రశ్నించాడని, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చాడని నివేదికలో పేర్కొంది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని తెలిపింది. తర్వాత పైలట్లు- మేడేకాల్ ఇచ్చారని, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ (ఆ÷ఈ) స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని వెల్లడించింది. ఈలోపే విమానం కూలిపోయిందని పేర్కొంది. ఈ ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. పక్షి ఢీకొన్న ఆనవాళ్లు కూడా కన్పించలేదని నివేదికలో తెలిపింది. 'విమానం ప్రయాణించిన మార్గానికి సమీపంలో పక్షులు ఎగరలేదు. పక్షి ఢీ కొన్న ఆనవాళ్లు కూడా గుర్తించలేదు. వాతావరణ సంబంధిత సమస్యలు కూడా లేవు. ఆకాశం కూడా క్లియర్‌గా ఉంది. విజిబిలిటీ- బాగుంది. గాలి స్వల్పంగా వీస్తోందని తెలిపింది. అంతేకాదు, ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. విమానంపై దాడి జరిగినట్లు- చెప్పేందుకు ఎలాంటి ఆధారాలూ కనిపించలేదని వివరించింది.

## శ్రీశైలం దారిలో భారీగా ట్రాఫిక్ జామ్

### 12 కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు

**హైదరాబాద్ :** వారాంతపు వరుస సెలవులు రావడం.. దానికి తోడు శ్రీశైలం డ్యాం గేట్లు- ఎత్తడంతో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు, సందర్శకుల తాకిడి ఎక్కువైంది. దీంతో హైదరాబాద్, శ్రీశైలం రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనాలు చీమల బారులు తీరినట్లుగా రోడ్డుపై నిలిచిపోయాయి. శనివారం శ్రీశైలం వెళ్లే దారిలో దోమలపెంట నుంచి సున్నిపెంట వరకు 12 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. 3 గంటలకు పైగా వాహనాలన్నీ రోడ్లపై నిలిచిపోయాయి. దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. నల్లమల అడవి మార్గంలో రోడ్లపై కిలోమీటర్ల మేర వేల వాహనాలు నిలిచిపోవడంతో పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ క్లియర్ చేస్తున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాలతో శ్రీశైలానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో గేట్లను ఎత్తడంతో డ్యాం సందర్శకులకు ఆకర్శనీయంగా కనువిందు చేస్తోంది. నల్లమల ప్రకృతి అందాలు, డ్యాంను చూడటంతో పాటు- శ్రీశైల ఆలయ దర్శనం కోసం భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వేల వాహనాలు రోడ్లపైన బారులు తీరాయి. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు మరింత సమయం పట్టనుందని పోలీసులు తెలిపారు. శ్రీశైలం జలాశయానికి ఇన్ ఎ÷-లో తగ్గడంతో శనివారం మూడు గేట్లను మూసేశారు అధికారులు. ప్రస్తుతం ఒక గేటు- ద్వారా 4,497 క్యూసెక్కుల నీరు నాగార్జున సాగర్ కు చేరుతోంది. సుంకేసుల, జూరాల నుంచి 1,37,635 క్యూసెక్కుల ఇనో వస్తుంది. జూలై నెలలోని శ్రీశైలం జలాశయానికి వరద వచ్చి.. డ్యామ్ పూర్తి స్థాయిలో నిండింది.






## కోల్‌కతాలో మరో దారుణం

### ఐఐఎం విద్యార్థినిపై అత్యాచారం

**కోల్‌కతా :** పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. రోజుకో ఘటన వెలుగులోకి వస్తుంది. కోల్‌కతాలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెనేజ్‌మెంట్ చదువుతున్న విద్యార్థినిపై మరో విద్యార్థి అత్యాచారం చేశాడు. ఓ విద్యార్థిని మానసికంగా కృంగిపోవడంతో ఆమె స్నేహితుడు కౌన్సిలింగ్ ఇస్తానని రమ్మని కబురు పంపాడు. విద్యార్థిని బాయ్స్ హాస్టల్‌కు వెళ్లిన తరువాత మత్తు మందు కలిపిన కూల్ డ్రింక్ ఆమెకు స్నేహితుడు ఇచ్చాడు. ఆమె స్పృహ కోల్పోయిన తరువాత ఆమెపై అతడు అత్యాచారం చేశారు. ఆమెకు స్పృహ వచ్చిన తరువాత తనపై అఘాయిత్యం జరిగిందని తెలుసుకొని అతడిని ప్రశ్నించింది. ఈ విషయం బయట చెబితే చంపేస్తానని బెదిరించాడు. వెంటనే ఆమె స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కోల్‌కతాలోని ఓ జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. నెల రోజుల క్రితం న్యాయ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగిన విషయం విదితమే.

## బాలికపై అత్యాచారం.. నేరస్తుడికి కఠిన శిక్ష

### బహిరంగంగా మరణ శిక్ష

**టెహ్రాన్ :** ఓ బాలికను హత్యాచారం చేసిన కేసులో దోషిగా తేలిన వ్యక్తికి ఇరాన్ అధికారులు బహిరంగంగా మరణశిక్ష విధించారు. ఈమేరకు స్థానిక మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. వాటి ప్రకారం .. బుకాన్‌కు చెందిన ఓ బాలికను అత్యాచారం చేసిన కేసులో ఓ వ్యక్తి దోషిగా తేలాడు. అతడికి బహిరంగంగా మరణశిక్ష విధించాలని భాధిత కుటు-ంబ సభ్యులు , ప్రజల నుంచి పెద్ద ఎత్తున అభ్యర్థనలు వచ్చాయి. మార్చిలో అతడికి మరణశిక్ష ఖరారు కాగా, సుప్రీం కోర్టు కూడా దాన్ని సమర్థించింది. భావోద్వేగాలతో ముడిపడిన కేసు కాబట్టి కఠినశిక్షపై నిర్ణయం తీసుకున్నామని న్యాయమూర్తి పేర్కొన్నారు. బాధిత కుటు-ంబ సభ్యుల కోరిక మేరకు శిక్షను విధిస్తున్నట్టు- చెబుతూ తాజాగా దాన్ని అమలు చేశారు. ఇరాన్‌లో బహిరంగంగా మరణశిక్షలు విధించడం సాధారణమే. హత్య, అత్యాచారం వంటి తీవ్రత ఎక్కువ ఉన్న కేసుల్లో ఇలాంటి కఠినమైన శిక్షలను అమలు చేస్తారు. మానవహక్కుల సంఘాల ప్రకారం.. ప్రపంచంలో ఎక్కువ మరణశిక్షలు అమలు చేసే దేశాల్లో ఇరాన్ రెండోస్థానంలో ఉంది. మొదటి స్థానంలో చైనా ఉంది.

## మావోయిస్టులకు ఎదురుదెబ్బ

### 23మంది మావోల లొంగుబాటు

**రాయపూర్ :** ఛత్తీస్‌గఢ్‌లో వరుస లొంగుబాట్లతో మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. భారీగా మావోలు లొంగిపోయారు సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట శనివారం 23 మంది మావోయిస్టులు లొంగిపోయారు. శుక్రవారం నారాయణపూర్ జిల్లాలో ఎస్పీ రాబిన్‌సన్ ఎదుట 22 మంది మావోయిస్టులు లొంగిపోయిన విషయం తెలిసిందే. సుక్మా జిల్లాలో లొంగిపోయిన 23 మందిపై రూ. 1.18 కోట్ల రివార్డ్ ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. లొంగిపోయిన వారిలో 9మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం గృహాలను నిర్మిస్తుందని ఆ రాష్ట్ర హోంమంత్రి విజయ శర్మ ప్రకటించారు. నక్సలిజం.. చాలామందిని వారి కుటు-ంబాలకు దూరం చేయడమే కాకుండా తండ్రి అయ్యే ఆనందం కూడా కోల్పోయేలా చేస్తుందని హోంమంత్రి ఆక్షేపించారు. ఉద్యమంలో ఉండి స్టెరిలైజేషన్ చేయించుకున్న వారు జనజీవన స్రవంతిలోకి వస్తే.. ఐవీఎఫ్ ద్వారా తల్లిదండ్రులు అయ్యే అవకాశం కల్పిస్తామన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉంటు-న్న యువతి, యువకులకు అవసరమైతే సామూహిక వివాహాలు జరిపిస్తామని మంత్రి వెల్లడించారు. సుక్మా జిల్లా మాజీ కలెక్టర్ అలెక్స్ పాల్ మీనన్‌ను కిడ్నాప్ చేసిన ఘటనలో కీలక పాత్ర వహించిన మావోయిస్టు నేత లోకేష్ కూడా లొంగిపోయిన వారిలో ఉన్నారు.

## ఉపాధ్యాయుడి లైంగిక వేధింపులు

### నిప్పంటించుకుని విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

**భువనేశ్వర్ :** ఒడిశాలో దారుణం చోటు-చేసుకుంది. ఓ ఉపాధ్యాయుడి లైంగిక వేధింపులు భరించలేని ఓ విద్యార్థిని ఆత్మహత్యకు ప్రయత్నించింది. దీంతో 90శాతం కాలిన గాయాలతో చావు బతుకుల మధ్య కొట్టు-మిట్టాడుతోంది. ఆమెను కాపాడేందుకు ప్రయత్నించిన తోటి విద్యార్థి మంటలంటు-కోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యింది. న్యాయం జరగడం లేదనే ఆవేదనతో కాలేజీ ప్రాంగణంలోనే పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. బాలేశ్వర్‌లోని ఫకీర్ మోహన్ కాలేజీలో ఓ విద్యార్థిని బీఈడీ రెండో సంవత్సరం చదువుతోంది. ఓ విభాగాధిపతి సదరు విద్యార్థినిని కొన్ని రోజులుగా లైంగికంగా వేధిస్తున్నాడు. తనమాట వినకుంటే భవిష్యత్తు నాశనం చేస్తానని బెదిరించసాగాడు. ఇవి భరించలేని ఆ విద్యార్థిని జూన్ 30న కాలేజీ యాజమాన్యానికి ఫిర్యాదు చేసింది. వారంలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ ఎటు-వంటి చర్యలు తీసుకోలేదు. వేధింపులకు గురిచేస్తున్న ఉపాధ్యాయుడిని రక్షించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించిన బాధిత విద్యార్థిని.. తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గత వారం రోజులుగా కాలేజీ క్యాంపస్‌లో నిరసన చేపట్టింది.

## కాశ్మీర్‌లో లోయలో పడ్డ వాహనం

**శ్రీనగర్ :** జమ్ము కశ్మీర్ రాష్ట్రం రాంబన్ జిల్లాలో శనివారం ఉదయం వాహనం లోయలో పడింది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు. గాయపడిన ఐదుగురిని ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులలో యావర్ అహ్మద్ పరిస్థితి విషమంగా ఉన్నట్టు- సమాచారం. యుక్రల్ పోగల పరిస్తాన్ ప్రాంతంలోని సేనాబాతిలో రోడ్డుపక్కన ఉన్న 600 అడుగుల లోయలో పర్యాటకుల వాహనం పడింది. రెస్క్యూ సిబ్బంది, అధికారులు అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంపై జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా, కేంద్ర మంత్రి జీతేంద్ర సింగ్ దిగ్భాం÷-రతి వ్యక్తం చేశారు. మృతులు కుటు-ంబాలకు లక్ష రూపాయలు, గాయపడిన 25 వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతులు తౌఖర్ అహ్మద్, షకీల్ అహ్మద్, గాయపడిన వారు మహ్మద్ రఫీక్, అబ్దుల్ లతీఫ్, అజాజ్ అహ్మద్‌గా గుర్తించారు. మిగిలిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.




# ఉచిత పథకాలు ఎవడబ్బ సొమ్ము!

అప్పులు చేసి అభివృద్ధి చేస్తున్నామన్న పాలకుల ధోరణి కారణంగా ..ఏటేటా రాష్ట్రాల్లో అప్పుల మూట పెరుగుతోంది. ఉచిత పథకాలే అభివృద్ధి అన్నచందంగా పాలన సాగుతోంది. అభివృద్ధి పక్కకుపోయింది. కేవలం పందేరాలు కొనసాగుతున్నాయి. విద్య,వైద్యరంగాలను విస్మరించారు. మంచినీటి సరఫరా సరిగా జరగడం లేదు. రోడ్ల విస్తరణ కానరావడం లేదు. దోమల నిర్మూలన అటకెక్కింది. పారిశుద్ధ్యం పడకేసింది.

గ్రామాల్లో ఆర్థిక కార్యకాలాపాలు సాగడం లేదు. ఈ క్రమంలో కొత్తకొత్త పథకాలతో ప్రజలకు దోచిపెడుతూ దానకర్ణుడిలా గొప్పలు చేసామని తెలుగు వల్లభులు చాటుకుంటున్నారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలతో ఖజానాను ఊడ్చేస్తున్నారు. ఇదంతా అభివృద్ధిగా చూపుతూ..దేశమంతా ఇదే పాటించాలన్న డిమాండ్‌ను పెడుతున్నారు. ఉచిత విద్యుత్, కిలో రూపాయికే సన్న బియ్యం, ఉచిత బస్సు, ఇంటింటికీ పెన్షన్లు వంటి పథకాల జోరు కొనసాగుతోంది. వీటికి తోడు కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇవన్నీ అమలు చేయడానికి అప్పులు చేయడం, వడ్డీలకు మళ్లీ అప్పులు చేయడం, వివిద రకాల్లో పన్నులు వడ్డించడం అలవాటయ్యింది. ఆదాయం పెచే శాఖలపై అదేపనిగా సమీక్షలు చేయడం చేస్తున్నారు. నిజానికి రైతులకు ఎంత ఉచిత విద్యుత్ అవసరమో లెక్కలేదు. ఎవరికి ఎంత పొలం ఉంది..వారికి ఎంత విద్యుత్ అసవరం.. వారు ఏ పంటలు పండిస్తున్నారో లెక్కలు తీయడం లేదు. ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో ఎందరు పంటలు పండిస్తున్నారు.. ఏ పంటలు పండిస్తున్నారు..అన్న లెక్కలు కూడా లేవు. కొందరు ఇతరత్రా పనులకు ఉచిత విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఉచిత విద్యుత్‌ను కూడా లెక్కగట్టి ఇవ్వాలి. ఏ పంట పండిస్తారో చూడాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో విద్యుత్ కొని ఇస్తున్నప్పుడు దానికి లెక్కా పత్రం ఉండాలి. ప్రజలను ఆదుకోవడం వేరు..ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను అమలు చేయడం ద్వారా తమను తాము గప్ప పాలకులుగా భావిస్తున్నారు. ఇప్పుడు ఖర్చు పెడుతున్న ప్రతిపైసా వీరి జేబులోంచి తీయడం లేదు. కనీసం ఒక్క రూపాయి కూడా ఇందులో కలపడంలేదు. రైతుభరోసా కావచ్చు...రుణమాఫీ కావచ్చు...ఇతర పథకాలు కావచ్చు..దుబారాను అరికట్టాలి. దూరదృష్టి లేకుండా పథకాల పేరుతో దుబారా చేస్తే నష్టపోయేది రాష్ట్రప్రజలే అని గుర్తించాలి. రూపాయికే కిలో బియ్యం అన్నది అర్థం లేని పథకంగా ఇప్పటికే గుర్తించాల్సింది. అయినా దానిని సమీక్షించడం లేదు. ఇలాంటి పథకాలు గుదిబండగా మారుతున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే దళారీలకు దందాలు చేసే పథకంగా మారింది. ఇలాంటి పథకాల వల్ల ఆర్థిక దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చే ప్రమాదం రాకుండా చూసుకోవాలి. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్ర వల్లభులు దీనిపై పాఠాలు నేర్చుకోవాలి. జీతాలకు ఇవ్వలేక, అభివృద్ధి పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేస్తున్నామనుకుంటున్న కాంగ్రెస్, కూటమి పాలకులు కళ్లు తెరవాలి. పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అప్పులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ అధికారాన్ని గుప్పిట్లో ఉంచుకుని చేస్తున్న యత్నాలు విరమించుకోవాలి. ఉచిత పథకాలపై నెత్తీనోరు మొత్తుకుంటున్నా ఇద్దరు సిఎంలు వాటిని ఆపాలని ప్రయత్నించడం లేదు సరికదా అదేదో మహత్కార్యం చేసినట్లుగా ప్రకటనలు చేస్తున్నారు. ఇంకా ఆలస్యం చేయకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత పథకాలపై కత్తెర వేయాలి. డబ్బుల పంపిణీని ఆపాలి. మరీ

ముఖ్యంగా దుబారా పథకాలపై సమీక్షించాలి. ఇబ్బడి ముబ్బడిగా పోటీపడి కొనసాగిస్తున్న ఉచిత పథకాలను రద్దు చేయాలి. రైతుబంధు, రైతుల రుణ మాఫీలు, ఉచిత్ గొర్రెల పథకం, దళితబంధు వంటి పథకాల కారణంగా తెలంగాన అప్పుల్లో కూరుకుపోయింది. వీటిగురించి గొప్పలు చెప్పడం మానుకోవాలి. పథకాలు ఎంతమంచివైనా అర్హులకు సాయం అందించడంలో తప్పు లేదు. కానీ దుబారా పథకాలను కొనసాగిస్తే ప్రజలు ఊరికే వచ్చిన వాటిని తింటారు. తరవాత తిట్టడానికి కూడా వెనకాడరు. విపక్షాలు కూడా ఈ పథకాలపై చర్చించి దుబారాను అరికట్టాలని కోరాలి. లేకుంటే వారు కూడా ఇందుకు బాధ్యతులు కాగలరు. రూపాయికి కిలో సన్న బియ్యం, ఉచిత విద్యుత్, రైతుభరోసా, ఉచిత బస్సు వంటి పథకాలు ఇలా ఒక్కోటి చెప్పుకుంటూ పోతే..ఒక్కో పథకంలో ఎంతమంది పేదలు, అందులో అర్హులు ఉన్నారో లెక్క గట్టాలి. ప్రచారార్భాటాలు కాకుండా ప్రజలు తమంతగా తాము బాగుపడ్డామని చెప్పగలిగినప్పుడే సుపరి పాలన అందించిన వారం అవుతాం. 78 ఏళ్ల స్వాతంత్ర్యం తరవాత కూడా ఇంకా పేదలు అంటూ పాలన చేయడం సరికాదు. ప్రజల కష్టాలను కొంతయినా తగ్గించగలిగే నిర్ణయాలు మాత్రమే కావాలి. ప్రజలకు నేరుగా డబ్బులు పందేరం అన్నది వారిని సోమరులను తయారు చేసే ప్రయత్నం మాత్రమే కాగలదు. బంగారు పళ్లెంలో అన్నం పెట్టాలని ఎవరూ కోరుకోవడం లేదు. అన్నం తినగలిగేలా, గౌరవంగా బతికేలా వారి జీవితాలకు అడ్డం పడకుండా నిర్ణయాలు తీసకుంటే అదే మేలు. అప్పుడే ప్రజలు స్వాగతిస్తారు. ఎసి గదుల్లో కూర్చుని నిర్ణయాలు చేయడం..అవి ప్రజలకు చేరుతున్నాయో లేదో గమనించకపోవడం కాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చేసేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకుంటే మంచిది. అంతేగానీ కులాలు,మతాలు పేరుతో విభజించి పథకాలు అమలు చేయడం సరికాదు.

# ప్లాస్టిక్ వద్దు.. పేపర్ బ్యాగే ముద్దు

## ఏటా జూలై 12న పేపర్ బ్యాగ్ దినోత్సవం




**న్యూఢిల్లీ:** భూమిలో త్వరగా కరిగిపోయే పేపర్ బ్యాగ్‌ల పేరు మీద ఓ దినోత్సవాన్ని జరిపే పరిస్థితులు ఈ రోజుల్లో ఉన్నాయి. కారణం కాలుష్యం. ఇందుకు సంబంధించి కొన్ని కఠిన వాస్తవాలు తెలుసుకోవాలి. ప్రతి సంవత్సరం జులై 12న ప్రపంచ దేశాలన్నీ పేపర్ బ్యాగ్ దినోత్సవాన్ని జరుపు తున్నాయి. తెల్లారితే చాలు... మనం ఏ షాపుకి వెళ్లినా... కూరగాయల కోసం, టిఫిన్ల కోసం వెళ్లినా ..ప్లాస్టిక్ లేదా పాలిథిన్ కవర్లలోనే ఐటెమ్స్ ఇస్తుంటారు. వాడి పారేశాక... అవి భూమిలో కరగవు. కొన్ని వేలు, లక్షల సంవత్సరాలు కరగకుండా అలాగే ఉంటాయి. ఫలితంగా సముద్రాలు, నదులు, డ్రైనేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పెరిగిపోతున్నాయి. చివరకు సముద్రాల్లో చేపల కంటే ప్లాస్టిక్ కవర్లే ఎక్కువనే రోజులు వచ్చేలా ఉన్నాయి. ఈ పాలిథిన్ కవర్ల బదులు మనమే పేపర్ బ్యాగులు వాడితే బాగుంటుందనే ప్రచారం మొదలైంది. వీటి వల్ల పర్యావరణానికి కాలుష్యం పెద్దగా ఉండదు. పైగా... ఇవి భూమిలో త్వరగా కరిగిపోతాయి. ప్రతి సంవత్సరం ఈ రోజున స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీల్లో పేపర్ బ్యాగుల వాడకం పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అలాగే పాలిథిన్ కవర్ల వల్ల కలిగే నష్టాలను వివరిస్తారు. అలాగే కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా ప్రజలను పేపర్ బ్యాగులు వాడమని ప్రోత్సహిస్తాయి. ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తాయి.అమెరికాకి చెందిన ఫ్రాన్సిస్ వోల్లే మొదటిసారి పేపర్ బ్యాగ్ యంత్రాన్ని తయారుచేశారు. ఓ రకమైన కలపతో ఈ బ్యాగులను తయారుచేస్తారు. 1871లో మార్గరెట్ నైట్... మరో యంత్రం చేశారు. అది ఫ్లాట్ బాటమ్ పేపర్ బ్యాగ్స్ తయారుచేసింది. ఆమెను గ్రాసరీ బ్యాగ్ మాతృమూర్తిగా పిలుస్తారు. ఇలా కాలక్రమంలో రకరకాల యంత్రాలు వచ్చి... మంచి పేపర్ బ్యాగులు తయారవుతున్నాయి. పేపర్ బ్యాగులు పర్యావరణానికి హాని చెయ్యవు. వీటిని వాడటం చాలా ఈజీ. వీటిలో ప్యాకింగ్ తేలిగ్గానే ఉంటుంది. ఇవి చూసేందుకు చాలా అందంగా ఉంటాయి. ఇవి భూమిలో విష వ్యర్థాలను వదలవు. వీటిని వాడేశాక... న్యూస్ పేపర్లు, మేగజైన్లు, పుస్తకాలుగా రీసైక్లింగ్ చెయ్యవచ్చు.గతేడాది 2022 నాటికి యూజ్ అండ్ త్రో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలంటూ 2017లో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ ఆచరణలో అది అమలు కావడం లేదు. మన దగ్గర మార్కెట్‌లోకి వస్తున్న ప్లాస్టిక్‌లో 80 శాతం తిరిగి సముద్రంలోకి చేరుతుంది. ప్లాస్టిక్ నియంత్రణ, డిస్పోజల్‌కు సరైన పద్ధతులు అమలు చేయకపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతోంది.

# 15 వేల మందిని తొలగించిన మైక్రోసాఫ్ట్

**మిగతా వారి ఉద్యోగాలు ఉండాలంటే ఏం చేయాలో చెప్పిన కంపెనీ**

**అన్ని విభాగాల్లోని ఉద్యోగులకు ఏఐ నైపుణ్యాలు అవసరమన్న మైక్రోసాఫ్ట్**

**ఉద్యోగులను తగ్గించడం ద్వారా 500 మిలియన్ డాలర్ల ఆదా**

**కొత్తగా 'మైక్రోసాఫ్ట్ ఎలెవేట్' కార్యక్రమానికి శ్రీకారం**




ఈ ఏడాది ఇప్పటి వరకు 15 వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించిన మైక్రోసాఫ్ట్.. మిగతా ఉద్యోగులకు కూడా హెచ్చరికలు జారీచేసింది. వారంతా ఏఐ (కృత్రిమ మేధ)లో నైపుణ్యం సాధిస్తేనే ఉద్యోగాలు ఉంటాయని, లేదంటే ఇంటికి పంపడం ఖాయమని తేల్చి చెప్పింది. ఈ ఏడాది కనీసం నాలుగు రౌండ్ల శ్రామిక శక్తిని తగ్గించిన ఈ రెడ్‌మండ్ దిగ్గజం.. ఎక్స్‌బాక్స్, గేమింగ్ విభాగం, సేల్స్ బృందాలను ప్రభావితం చేసే తాజా రౌండ్‌లో దాదాపు 9 వేలమంది ఉద్యోగులను తగ్గించింది. అలాగే, మేలో 6 వేల మందిని, జూన్‌లో కొన్ని వందల మందిని ఉద్యోగాల నుంచి తొలగించింది. మైక్రోసాఫ్ట్ డెవలపర్ డివిజన్ అధ్యక్షురాలు జూలియా లియుసన్ ఇటీవల మేనేజర్లకు కృత్రిమ మేధస్సు వినియోగంపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఇకపై ఏఐ ఐచ్ఛికం కాదని, ప్రతి ఒక్కరు దానిని తప్పకుండా నేర్చుకోవాల్సిందేనని తేల్చి చెప్పారు. ఏఐ నైపుణ్యాలను బట్టే మీ పనితీరును అంచనా వేస్తామని పేర్కొన్నారు. అన్ని విభాగాల్లోని ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ కోపిలాట్, అజూర్ ఏఐ, గిట్‌హబ్ కోపిలాట్ వంటి టూల్స్ ఉపయోగించే సామర్థ్యం అవసరమని పేర్కొన్నారు. ఏఐ కోసం మైక్రోసాఫ్ట్ భారీగా వ్యయం చేస్తుండటంతో నిర్వహణ వ్యయాలను తగ్గించుకోవడంలో భాగంగానే ఉద్యోగులను తొలగిస్తున్నట్టు విశ్లేషకులు చెబుతున్నారు. ఈ చర్యల ద్వారా మైక్రోసాఫ్ట్ ఇప్పటికే సుమారు 500 మిలియన్ డాలర్లను ఆదా చేసినట్టు తెలిసింది. మైక్రోసాఫ్ట్ ఈ ఏడాది ఏఐలో 80 బిలియన్ డాలర్లను వెచ్చించనుంది. ఈ ఉద్యోగాల కోతలు ఏఐ వల్ల మాత్రమే కాదని, ఖర్చుల కట్టడికి తీసుకున్న చర్యల్లో భాగమని మైక్రోసాఫ్ట్ ప్రెసిడెంట్ బ్రాడ్ స్మిత్ తెలిపారు. మైక్రోసాఫ్ట్ కొత్తగా 'మైక్రోసాఫ్ట్ ఎలెవేట్' అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. వచ్చే ఐదు సంవత్సరాల్లో రెండు కోట్ల మందికి ఏఐలో శిక్షణ ఇవ్వాలనే లక్ష్యంతో దీనిని రూపొందించారు.



# భారత్‌లో 'ఎక్స్' వినియోగదారులకు గుడ్ న్యూస్

**సబ్ స్క్రిప్షన్ ధరలతో ఇబ్బంది పడుతున్న ఎక్స్ వినియోగదారులు**

**కీలక నిర్ణయం తీసుకున్న ఎలాన్ మస్క్**

**సబ్ స్క్రిప్షన్ ధరలను తగ్గిస్తూ నిర్ణయం**

ప్రపంచ శ్రీమంతుడు ఎలాన్ మస్క్ ట్విట్టర్ ను కొనుగోలు చేసిన తర్వాత దాని పేరును ఎక్స్ గా మార్చిన సంగతి తెలిసిందే. అంతేకాదు, అప్పటి వరకు ఉచితంగా ఉన్న ట్విట్టర్ బ్లూ టిక్ ఖాతాలకు పెయిడ్ సబ్ స్క్రిప్షన్ ను తీసుకొచ్చారు. ఈ పెయిడ్ సబ్ స్క్రిప్షన్ తో మన దేశంలో అనేక మంది ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో మస్క్ కీలక నిర్ణయం తీసుకున్నారు. సబ్ స్క్రిప్షన్ ధరలను భారీగా తగ్గించారు. తాజా నిర్ణయం ప్రకారం... నెలకు రూ. 5,130గా ఉన్న ప్రీమియం ప్లస్ సబ్ స్క్రిప్షన్ ధర రూ. 3 వేలకు అందుబాటులోకి రానుంది. రూ. 900గా ఉన్న ప్రీమియం సబ్ స్క్రిప్షన్ ధర రూ. 470కి తగ్గనుంది.

యాప్ వర్షన్ లో బేసిక్ ప్లాన్ నెలకు రూ. 244గా ఉన్న ధర రూ. 170కి... ప్రీమియం రూ. 650 నుంచి రూ. 427కి... ప్రీమియం ప్లస్ రూ. 3,470 నుంచి రూ. 2,570కి దిగిరానున్నాయి.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

**కేంద్ర ఎన్నికల కమిషన్ పరిశీలన**

**న్యూఢిల్లీ :** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు- తెలుస్తోంది. త్వరలోనే దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ చేపట్టనున్నట్లు- కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు తెలిపారు. ఆగస్టులో ఓటర్ల జాబితా సవరణని ప్రారంభించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తోంది. బీహార్ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై ఇప్పటికే పెద్ద ఎత్తున విమర్శలు, ఆరోపణలు వస్తున్నాయి. ప్రత్యేక సవరణకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తూనే ఈసీకి సుప్రీంకోర్టు కొన్ని సూచనలు చేసింది. బీహార్ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, తమిళనాడు తదితర రాష్ట్రాల్లోనూ ఇదే పక్రియను చేపట్టనుందని ప్రచారం జరుగుతోంది. ఎన్నికలు జరిగే రాష్ట్రాల్రే కాకుండా దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సిద్ధమవుతున్నట్లు- కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఆయా రాష్ట్రాల్ర ఎన్నికల సంఘం అధికారులకు ఇప్పటికే సమాచారం ఇచ్చినట్లు- ఈసీ అధికారులు తెలిపారు. పూర్తిస్థాయి షెడ్యూల్‌ని త్వరలోనే కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.





## కపిల్ దేవ్‌ను దాటేసిన బుమ్రా

లార్డ్స్ టెస్ట్‌లో జస్ప్రీత్ బుమ్రా భారత ఫాస్ట్ బౌలర్లకు ఇప్పటివరకు కలలో కూడా సాధ్యం కాని దాన్ని నిజం చేశాడు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంగా రెండో టెస్ట్‌కు దూరంగా ఉన్న బుమ్రా, మూడో టెస్ట్ రెండో రోజు ఉదయం బంతి పట్టుకోగానే ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌లపై సునామీలా విరుచుకుపడ్డాడు. అతను ఈ ఇన్నింగ్స్లో 5 వికెట్లు తీయడమే కాకుండా దిగ్గజ బౌలర్ కపిల్ దేవ్ రికార్డును కూడా బద్దలు కొట్టాడు. లార్డ్స్ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టి, జస్ప్రీత్ బుమ్రా తన కెరీర్‌లో 15వ ఐదు వికెట్ల ఘనతను పూర్తి చేసుకున్నాడు. దీనిలో స్పెషాలిటీ ఏంటంటే.. ఇది విదేశీ గడ్డపై బుమ్రా 13సార్లు ఐదు వికెట్లు తీసిన ఘనతను సాధించాడు. దీంతో అతను కపిల్ దేవ్‌ను వెనక్కి నెట్టాడు. కపిల్ దేవ్ పేరు మీద 12 సార్లు ఐదు వికెట్లను తీసిన ఘనత సాధించిన రికార్డు ఉంది. ఇప్పుడు బుమ్రా విదేశీ గడ్డపై అత్యధిక సార్లు ఐదు వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు. విదేశీ గడ్డపై అత్యధిక ఐదు వికెట్ల ఘనతలు సాధించిన వారిలో జస్ప్రీత్ బుమ్రా టాప్ ప్లేసులో ఉన్నాడు. బుమ్రా తర్వాతి స్థానంలో భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ ఉన్నాడు. అతను విదేశీ గడ్డపై 12 సార్లు ఐదు వికెట్లు తీశాడు. మూడో స్థానంలో భారత అత్యుత్తమ స్పిన్నర్లలో ఒకరైన అనిల్ కుంబ్లే నిలిచాడు.. తను 10 సార్లు ఈ ఫీట్‌ను నమోదు చేసుకున్నాడు. ఇక నాలుగో స్థానంలో టీమిండియా సీనియర్ పేసర్ ఇషాంత్ శర్మ ఉన్నాడు. అతను 9 సార్లు ఈ ఘనతను సాధించాడు. లార్డ్స్ మైదానంలో ఏదో ఒక రికార్డును తమ పేరు మీద నమోదు చేసుకోవాలని ప్రతి క్రికెటర్ కలలు కంటారు. కానీ బుమ్రా ఈ మైలురాయిని చేరుకున్న తర్వాత కూడా చాలా సైలెంటుగా కనిపించాడు. శుక్రవారం ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ సందర్భంగా తన స్పెల్‌లో జోఫ్రా ఆర్చర్‌ను అవుట్ చేసి అతను ఐదు వికెట్లు పూర్తి చేసుకున్నాడు. అది బుమ్రాకు ఆ ఉదయం లభించిన నాలుగో వికెట్. తన అద్భుతమైన బౌలింగ్ సాయంతో భారత్ ఇంగ్లాండ్‌ను 387 పరుగులకే కట్టడి చేసింది. రెండో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్ 4 వికెట్ల నష్టానికి 251 పరుగులతో ముందుకు సాగింది. జామీ స్మిత్, బ్రైడాన్ కార్స్ హాఫ్ సెంచరీలు సాధించారు. అయితే, ఆ తర్వాత ఇంగ్లాండ్ జట్టు భారత బౌలర్ల ముందు తడబడింది.

## జో రూట్ ప్రపంచ రికార్డ్

### అత్యధిక క్యాచ్‌లు తీసుకున్న జో రూట్



టెస్ట్ క్రికెట్ చరిత్రలో కేవలం నలుగురు ఆటగాళ్ళు మాత్రమే 200o క్యాచ్‌లు తీసుకున్నారు. ఇంగ్లాండ్‌కు చెందిన జో రూట్ ఇప్పుడు ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. అది కూడా రాహుల్ ద్రవిడ్ పేరిట ఉన్న ప్రపంచ రికార్డును బద్దలు కొట్టి.. నంబర్ వన్‌గా నిలిచాడు. లార్డ్స్ వేదికగా భారత్ తో జరిగిన 3వ టెస్ట్ మ్యాచ్ లో జో రూట్ టీమిండియా బ్యాట్స్ మన్ కరుణ్ నాయర్ ను క్యాచ్ తో పట్టుకున్నాడు. ఈ క్యాచ్ తో టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యధిక క్యాచ్ లు పట్టిన ఫీల్డర్ గా జో రూట్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు భారత మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్ పేరిట ఉండేది. 301 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో ఫీల్డింగ్ చేసిన ద్రవిడ్ మొత్తం 210 క్యాచ్‌లు పట్టి ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఇప్పుడు జో రూట్ ఈ రికార్డును బద్దలు కొట్టడంలో విజయం సాధించాడు. జో రూట్ ఇప్పటివరకు 156 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి, 296 ఇన్నింగ్స్‌లలో ఫీల్డింగ్ చేశాడు. ఈ సమయంలో, అతను తీసుకున్న క్యాచ్‌ల సంఖ్య సరిగ్గా 211లి. దీనితో, టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యధిక క్యాచ్‌లు తీసుకున్న ఫీల్డర్‌గా జో రూట్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో అత్యధిక క్యాచ్‌లు పట్టిన ప్రపంచ రికార్డు శ్రీలంక మాజీ కెప్టెన్ మహేల జయవర్ధనే పేరిట ఉంది. అంతర్జాతీయ క్రికెట్‌లో 768 ఇన్నింగ్స్‌లలో (టీ20oటెస్ట్oవన్డే) ఫీల్డింగ్ చేసిన జయవర్ధనే మొత్తం 440 క్యాచ్‌లు పట్టడం ద్వారా ఈ ప్రపంచ రికార్డును నెలకొల్పాడు.

# సెంచరీతో చరిత్ర సృష్టించిన కేఎల్ రాహుల్



ఇంగ్లండ్ గడ్డపై టీమిండియా స్టార్ ఓపెనర్ కేఎల్ రాహుల్ దుమ్మురేపుతున్నాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో రెండో సెంచరీ నమోదు చేశాడు. లార్డ్స్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో సింగిల్ తీసిన రాహుల్.. 176 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. అద్భుతమైన బ్యాటింగ్‌తో కీలక భాగస్వామ్యాలతో రాహుల్ జట్టును ఆదుకున్నాడు. అయితే సెంచరీ పూర్తయిన వెంటనే షోయబ్ బషీర్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. కరుణ్ నాయర్‌తో కలిసి రెండో వికెట్‌కు 61 పరుగులు జోడించిన రాహుల్.. రిషభ్ పంత్‌తో నాలుగో వికెట్‌కు 141 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. క్రికెట్ పుట్టిల్లు లార్డ్స్‌లో రాహుల్‌కు ఇది రెండో సెంచరీ. దాంతో ఓ అరుదైన రికార్డ్‌ను కేఎల్ రాహుల్ తన ఖాతాలో వేసుకున్నాడు. టెస్ట్‌ల్లో లార్డ్స్ వేదికగా రెండు శతకాలు నమోదు చేసిన తొలి ఆసియా ఓపెనర్‌గా నిలిచాడు. ఈ ఘనతను అందుకున్న రెండో బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. రాహుల్ కంటే ముందు టీమిండియా దిగ్గజ క్రికెటర్ వెంగ్‌సర్కార్ లార్డ్స్ వేదికగా మూడు సెంచరీలు బాదాడు. లార్డ్స్ వేదికగా కేఎల్ రాహుల్ తన తొలి శతకాన్ని 2021లో నమోదు చేశాడు. ఆ మ్యాచ్‌లో టీమిండియా 151 పరుగుల తేడాతో విజయం సాధించింది. విరాట్ కోహ్లీ, సచిన్ టెండూల్కర్ వంటి దిగ్గజాలు లార్డ్స్ వేదికగా సెంచరీ అందుకోలేకపోయారు. లార్డ్స్ మైదానంలో భారత్ నుంచి 10 మంది బ్యాటర్లు మాత్రమే సెంచరీలు నమోదు చేసి హానర్ బోర్డులో తమ పేరును లిఖించుకున్నారు. ఓవరాల్‌గా కేఎల్ రాహుల్‌కు ఇది 10వ టెస్ట్ సెంచరీ కాగా.. ఇంగ్లండ్ గడ్డపై నాలుగో టెస్ట్ శతకం. దాంతో ఇంగ్లండ్ గడ్డపై మూడు సెంచరీలు సాధించిన తొలి భారత ఓపెనర్‌గా రాహుల్ నిలిచాడు. గ్రేమ్ స్మిత్(5 సెంచరీలు) తర్వాత 2000 నుంచి ఇంగ్లండ్ గడ్డపై అత్యధిక సెంచరీలు బాదిన విదేశీ ఓపెనర్‌గా రికార్డ్ అందుకున్నాడు. రాహుల్ సాధించిన 10 టెస్ట్ సెంచరీల్లో 9 శతకాలు విదేశీ గడ్డపైనే నమోదు చేయడం గమనార్హం. ఇందులో ఇంగ్లండ్ గడ్డపై నాలుగు, దక్షిణాఫ్రికాలో రెండు, ఆస్ట్రేలియా, శ్రీలంక, వెస్టిండీస్‌లలో ఒక్కో సెంచరీలు ఉన్నాయి. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు 5 ఇన్నింగ్స్‌లు ఆడిన రాహుల్ 42, 137,2, 55, 100 పరుగులతో రాణించాడు.



## రెండో రోజు బంతి మార్పుపై వివాదం

భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య లార్డ్స్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్ చాలా చర్చనీయాంశంగా మారింది. రెండో రోజు బంతి మార్పుపై పెద్ద వివాదం చెలరేగింది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 80 ఓవర్ల తర్వాత రూల్స్ ప్రకారం భారత్ కొత్త బంతిని అందుకుంది. అయితే 10 ఓవర్లు పూర్తయ్యేసరికే బంతి ఆకారం దెబ్బతిన్నది. భారత ఆటగాళ్ల ఫిర్యాదులో బంతిని పరిశీలించిన అంపైర్ మరో బాల్‌ను తెప్పించాడు. 10 ఓవర్లు మాత్రమే ఆడిన బాల్ తీసుకొచ్చాడు. అయితే ఈ బంతి పాతదానికి కంటే మరి ఘోరంగా ఉండటంతో భారత ఆటగాళ్లు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఇదే విషయాన్ని అంపైర్‌కు చెప్పే ప్రయత్నం చేయగా.. అతను వినిపించుకోలేదు. దాంతో మరింత అసహానానికి గురైన గిల్.. అంపైర్‌తో గొడవపడ్డాడు. ఇప్పుడు జో రూట్ దీనిపై స్పందించాడు. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో జో రూట్ బంతి మార్పుపై మాట్లాడాడు. టీమిండియా తీరుపై రూట్ ప్రశ్నలు లేవనెత్తాడు. డ్యూక్స్ బంతి మార్పుపై ఇంత చర్చ అవసరం లేదని జో రూట్ అభిప్రాయపడ్డాడు. జో రూట్ మాట్లాడుతూ.. "ఒక వేళ బంతి ఆకారం దెబ్బతింటే దానిని మార్చుకోవాలి. కానీ దీనిపై ఎటువంటి రాద్ధాంతం చేయకూడదు. ఇక్కడ ప్రపంచం అంతమైపోయిందని నేను అనుకోవడం లేదు. ఇది ఆటలో ఒక కొత్త మలుపు తీసుకువస్తుందని నేను భావిస్తున్నాను. మార్పులకు అనుగుణంగా మారే సామర్థ్యం మీకు ఉండాలి. దాని వల్ల స్వింగ్ ఆగిపోయినా లేదా మరింత పెరిగినా సరే రాణించే కెపాసిటీ ఉండాలి." అంటూ జో రూట్ అభిప్రాయపడ్డాడు. లార్డ్స్‌లో జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో జో రూట్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. జో రూట్ 199 బంతుల్లో 104 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ క్రమంలో 10 ఫోర్లు కొట్టగలిగాడు. లార్డ్స్‌లో జో రూట్ రికార్డు అద్భుతంగా ఉంది. జో రూట్ మరోసారి అదే తరహా ప్రదర్శన చేశాడు. జో రూట్ అద్భుతమైన బ్యాటింగ్ దెబ్బకు ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 112.3 ఓవర్లలో 387 పరుగులు చేసింది. భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ఇప్పటివరకు అద్భుతమైన ప్రదర్శన చేసింది. రెండో రోజు చివరి నాటికి టీమిండియా ఆటగాళ్లు 43 ఓవర్లు ఆడి 3 వికెట్లు కోల్పోయి 145 పరుగులు చేశారు. కేఎల్ రాహుల్ ప్రస్తుతం 53 పరుగులతో నాటౌట్‌గా ఉండగా.. కరుణ్ నాయర్ 40 పరుగులు చేసి ఔటయ్యాడు. శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ బ్యాట్ నుంచి పరుగులు రాలేదు. ప్రస్తుతం కేఎల్ రాహుల్‌తో పాటు రిషబ్ పంత్ 19 పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నాడు. భారత జట్టుకు మూడో రోజు చాలా కీలకం.

## 387 పరుగులకు టీమ్ ఇండియా ఆలౌట్



లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్, టీమ్ ఇండియా మధ్య మూడో టెస్ట్ జరుగుతోంది. మూడోరోజు ఆటలో భాగంగా తొలి ఇన్నింగ్స్లో టీమ్ ఇండియా 387 పరుగులకు ఆలౌటైంది. ఇంగ్లాండ్ కూడా తన తొలి ఇన్నింగ్స్లో సరిగ్గా 387 పరుగులకే ఆలౌటైన విషయం తెలిసిందే. ఇలా ఇరు జట్లూ సమాన స్కోర్లకు ఆలౌట్ కావడం 2015 తర్వాత ఇదే మొదటి సారి కావడం విశేషం. భారత బ్యాటర్లలో కేఎల్ రాహుల్ (100), రిషబ్పంత్ (74), రవీంద్ర జడేజా (72) రాణించారు.




## టీ20 ప్రపంచ కప్ టోర్నీకి ఇటలీ మొదటిసారిగా అర్హత


టీ20 క్రికెట్ పరిచయం తర్వాత ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ప్రజాదరణ పొందుతోంది. మూడు గంటల్లోనే మ్యాచ్ ఉత్సాహంగా ముగుస్తుంది. కాబట్టి అనేక యూరోపియన్ దేశాలు క్రికెట్ ఆడేందుకు ఆసక్తిని చూపుతున్నాయి. వచ్చే ఏడాది భారత్, శ్రీలంక దేశాలు సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న టీ20 ప్రపంచ కప్ టోర్నీకి ఇటలీ మొదటిసారిగా అర్హత సాధించింది. దీని ద్వారా ఇప్పటివరకు క్రికెట్ వైపు చూడని యూరోపియన్ దేశాలలో ఇటలీ అర్హత సాధించడం ఒక ప్రత్యేకత. టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్ కోసం యూరోపియన్ ప్రాంతీయ క్వాలిఫయర్ మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో ఇటలీ, నెదర్లాండ్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఇటలీ నిర్దేశించిన 135 పరుగుల లక్ష్యాన్ని నెదర్లాండ్స్ జట్టు 16.2 ఓవర్లలో ఛేదించింది. దీని ద్వారా నెదర్లాండ్స్ జట్టు టీ20 ప్రపంచ కప్ టోర్నీకి నేరుగా అర్హత సాధించింది. నెదర్లాండ్స్ జట్టుపై ఇటలీ ఓడినప్పటికీ.. గ్రూప్‌లో 4 మ్యాచ్ లు ఆడిన ఇటలీ 2 విజయాలు, ఒక పరాజయం, ఒక ఫలితం తేలని మ్యాచ్‌తో 5 పాయింట్లు ఖాతాలో వేసుకుని పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలవడం ద్వారా ముందంజ వేసింది. పాయింట్ల పట్టికలో స్కాట్లాండ్ జట్టుతో పోలిస్తే అధిక రన్ రేట్ సాధించిన ఇటలీ జట్టు ప్రస్తుతం టీ20 ప్రపంచ కప్ టోర్నీకి అర్హత సాధించింది. ఇదిలా ఉండగా.. గత 4 టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్లలో స్థానం సంపాదించిన స్కాట్లాండ్ జట్టు ప్రస్తుతం టీ20 ప్రపంచ కప్ టోర్నీకి అర్హత సాధించకుండానే నిష్క్రమించింది. మొత్తం 20 జట్లు 2026 టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో ఆడనున్నాయి. ప్రస్తుతం వరకు 15 జట్లు అర్హత సాధించాయి. ఇంకా ఈస్ట్ ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్ టోర్నమెంట్ నుంచి 3 జట్లు, ఆఫ్రికా క్వాలిఫయర్ ద్వారా రెండు జట్లు ప్రపంచ కప్ టోర్నమెంట్‌కు అర్హత సాధించనున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ ఆస్ట్రేలియా టెస్ట్ క్రికెట్ ఆటగాడు జో బర్న్స్ ప్రస్తుతం ఇటలీ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. గత టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్ సమయంలో పాకిస్థాన్ అమెరికా జట్టుతో ఓడిపోయిన నేపథ్యంలో.. ప్రస్తుతం ఇటలీ జట్టు ప్రపంచ కప్ టీ20 టోర్నమెంట్‌లో ఆడనున్నందున పాకిస్తాన్ జట్టు జాగ్రత్తగా ఉండాలని భారత అభిమానులు సరదాగా కామెంట్లు చేస్తున్నారు.

## కీరన్ పొలార్డ్ సూపర్ ఇన్నింగ్స్

మేజర్ లీగ్ క్రికెట్ 2025 టోర్నమెంట్‌లో ఎంఐ న్యూయార్క్ జట్టు ఫైనల్‌కు చేరుకుంది. ఛాలెంజర్ మ్యాచ్‌లో టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్టును 7 వికెట్ల తేడాతో ఓడించి ఎంఐ న్యూయార్క్ రెండో సారి టైటిల్ మ్యాచ్‌కు అర్హత సాధించింది. డల్లాస్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఎంఐ న్యూయార్క్ టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకోగా.. ముందుగా టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్టు బ్యాటింగ్ చేసింది. టెక్సాస్ సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 166 పరుగులు చేసింది. సూపర్ కింగ్స్ బ్యాటర్లలో కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్(42 బంతుల్లో 59 పరుగులు), అకీల్ హుస్సేన్(32 బంతుల్లో 55 పరుగులు), డొనొవాన్ ఫెరీరా(20 బంతుల్లో 32 పరుగులు) రాణించారు. ఈ ముగ్గురి ఇన్నింగ్స్ కారణంగా టెక్సాస్ సూపర్ కింగ్స్ 5 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేయగలిగింది. ఎంఐ న్యూయార్క్ బౌలర్లలో ట్రిస్టన్ లస్ 3 వికెట్లు పడగొట్టగా.. రిషిల్ ఉగార్కర్ 2 వికెట్లు తీశాడు. అనంతరం 167 పరుగుల లక్ష్యంలో న్యూయార్క్ జట్టు బరిలోకి దిగగా.. ఆరంభంలోనే క్వింటన్ డికాక్(6) రూపంలో కీలక వికెట్ ను కోల్పోయింది. వన్ డౌన్ బ్యాటర్ మైఖేల్ బ్రేస్ వెల్(8) కూడా పూర్తిగా విఫలమయ్యాడు. ఓపెనర్ మోనాంక్ పటేల్ 39 బంతుల్లో 49 పరుగులు చేశాడు. దీనితో పాటు నికోలస్ పూరన్ 36 బంతుల్లో అజేయంగా 52 పరుగులు చేశాడు. ఎంఐ న్యూయార్క్ స్టార్ బ్యాటర్ కీరన్ పొలార్డ్ దంచి కొట్టడంతో విజయం సొంతమైంది. పొలార్డ్ 22 బంతుల్లోనే 213.64 స్ట్రైక్ రేట్‌తో 47 పరుగులు చేశాడు. ఐపీఎల్ లాగే ఇప్పుడు మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో కూడా కీరన్ పొలార్డ్ సూపర్ కింగ్స్ ను ఓడించి జట్టుకు భారీ విజయాన్ని అందించి ఫైనల్‌కు చేర్చాడు. నికోలస్ పూరన్, కీరన్ పొలార్డ్ రెచ్చిపోవడంతో 19 ఓవర్లలో కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి ఎంఐ న్యూయార్క్ లక్ష్యాన్ని ఛేదించింది. టెక్సాస్ సూపర్ కింగ్స్ బౌలర్లలో అకీల్, జియా ఉల్ హక్, నూర్ అహ్మద్ తలో వికెట్ పడగొట్టారు. లీగ్ దశలో ఎంఐ న్యూయార్క్ ప్రదర్శన అంతగా ఆకట్టుకోనప్పటికీ.. వారు ఏదో విధంగా ప్లేఆఫ్స్‌కు చేరుకున్నారు. ఇప్పుడు వారు టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్టును ఓడించి ఫైనల్‌కు చేరుకున్నారు. జులై 13న వేకువ జామున 5.30 గంటలకు వాషిం గ్టన్ ఫ్రీడమ్ జట్టుతో ఎంఐ న్యూయార్క్ జట్టు తలపడ నుంది. వాషింగ్టన్ ప్రదర్శన మొదటి నుంచి బాగుంది. అందుకే ఫైనల్‌లో వారు గెలుపొందేందుకు ఫేవరేట్‌గా ఉన్నారు.



# పెద్ది నుంచి గౌర్నాయుడు లుక్ విడుదల




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది'. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో, గ్రామీణ క్రీడల నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని.. వెంకట సతీష్ కిలారు నిర్మించగా, మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. కాగా ఈ మూవీలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలో కనిపించనున్నారు. విజువల్ పరంగా సినిమాకి ప్రత్యేకంగా నిలిచేలా ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, సంగీతానికి ఎ.ఆర్. రెహమాన్ అందిస్తున్నారు. ఇక రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026 మార్చి 27న ఈ చిత్రాన్ని విడుదల చేయాలని చిత్ర బృందం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, ఫస్ట్ లుక్స్‌తో సినిమాపై అంచనాలు కూడా భాగా పెరిగిపోయ్యాయి. అయితే తాజాగా చిత్రబృదం నేడు సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా, ఈ మూవీలో ఆయన పాత్రకు సంబంధించిన పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్‌ను 'పెద్ది' చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సందర్భంగా విడుదలైన శివరాజ్ కుమార్ ఫస్ట్ లుక్ సినిమాలోని అతని పాత్ర ఎంత బలమైనదో చూపించింది. మందపాటి హ్యాండిల్ బార్ మీసం, గంభీరమైన చూపుతో.. శివరాజ్ కుమార్ లుక్ అదిరిపోయింది. కాగా ఈ మూవీలో ఆయన 'గౌర్నాయుడు' పాత్రలో కనిపించనున్నారు.

# అవతార్ తరహా టెక్నాలజీ తీసుకొస్తా..

ప్రస్తుతం తన మార్క్ సినిమా కోసం ఎదురుచూస్తున్నారు డైరెక్టర్ శంకర్. ఇటీవల ఆయన తెరకెక్కించిన రెండు సినిమాలు ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయాయి. ఇందులో గేమ్ ఛేంజర్ లాంటి సినిమాలు ఉండడంతో విమర్శలు ఎదుర్కొన్నారు. ఇప్పుడాయన తన తదుపరి ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. దాని వివరాలు పంచుకున్నారు. అది భారతదేశం గర్వించే సినిమా అవుతుందన్నారు. తాజాగా జరిగిన ఓ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. లక్ష కాపీలు అమ్ముడైన 'వేల్పారి' అనే నవల గురించి మాట్లాడారు. దీని ఆధారంగా ఆయన తన కలల ప్రాజెక్ట్‌ను తెరకెక్కించనున్నట్లు- తెలిపారు. ఒకప్పుడు నా డ్రీమ్ ప్రాజెక్ట్ 'రోబో'. ఇప్పుడు 'వేల్పారి'. భారీ బడ్జెట్‌తో ఇది రానుంది. ఇప్పటివరకూ చేసిన అతిపెద్ద చిత్రాల్లో ఇది ఒకటి అవుతుంది. దీనికి భారీ స్థాయిలో కాస్ట్యూమ్స్, ఆర్ట్ డిజైన్స్, టెక్నాలజీ అవసరం ఉంది. 'గేమ్ ఆఫ్ థ్రోన్స్', 'అవతార్' వంటి చిత్రాలకు ఉపయోగించిన సాంకేతికను పరిచయం చేయనున్నాను. ప్రపంచమంతా దీన్ని గుర్తిస్తుంది. త్వరలోనే నా కల నిజం కావాలని కోరుకుంటున్నాను' అని శంకర్ తెలిపారు. భారీ అంచనాల నడుమ శంకర్- కమల్‌హాసన్ కాంబోలో తెరకెక్కిన 'ఇండియన్ 2' నిరాశను మిగిల్చింది. దాని తర్వాత రామ్‌చరణ్ హీరోగా 'గేమ్ ఛేంజర్'ను రూపొందించారు. ఈ ఏడాది సంక్రాంతికి వచ్చిన ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకోలేదు. దీంతో ఆయన తన తదుపరి ప్రాజెక్ట్ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకుంటు-న్నారు. దీనికోసం కన్నడ హీరో యశ్‌తో కూడా సంప్రదింపులు జరిపినట్లు- వార్తలు వస్తున్నాయి. బాలీవుడ్ నిర్మాతలు కూడా ఇందులో భాగం కానున్నట్లు- టాక్ వినిపిస్తోంది.



# యానిమల్ లాంటి హీరోతో డేటింగ్

## నటి రష్మిక మందన్న హాట్ కామెంట్స్

వరుస సినిమాలతో అలరిస్తున్నారు నేషనల్ క్రష్ రష్మిక కెరీర్‌కు, 'యానిమల్' మూవీ ఎంతో విజయాన్ని అందించింది. అదే స్థాయిలో విమర్శలు కూడా వచ్చాయి. తాజాగా రష్మికను.. ఓ ఇంటర్వ్యూలో నిజ జీవితంలో యానిమల్ హీరో పాత్ర స్వభావం ఉన్న వ్యక్తితో మీరు డేటింగ్ చేస్తారా? అతడిలో మార్పు తీసుకురాగలరా? అని ప్రశ్న ఎదురవ్వగా .. ఆసక్తికర సమాధానమిచ్చింది రష్మిక. అలాంటి వ్యక్తితో డేటింగ్ చేయడానికి అభ్యంతరం లేదన్నారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. ఇదే ఇంటర్వ్యూలో ఆమె ప్రేమపై తన అభిప్రాయాన్ని కూడా పంచుకున్నారు. మనం ఎవరినైనా ప్రేమిస్తే.. మనల్ని ఎవరైనా ప్రేమిస్తే మార్పు కచ్చితంగా జరుగుతుందని నేను నమ్ముతాను. ఎందుకంటే భాగస్వామితో కలిసి ఉంటున్నప్పుడు వారితో కలిసి జీవితాన్ని పంచుకుంటున్నప్పుడు ఇద్దరి వ్యక్తిత్వాల్లో మార్పు వస్తుంది. ఒకరికి ఒకరు అభిప్రాయాలు పంచుకుంటారు. ఇష్టాయిష్టాలు తెలుసుకుంటారు. ఒకరి కోసం ఒకరు మారతారు. మీ ప్రాణ స్నేహితుడితో కాని, మీ భాగస్వామితోనే కాని కొంతకాలం కలిసి ప్రయాణించాక అకస్మాత్తుగా పాత రోజులను గుర్తుచేసుకుంటే వారి కోసం మీరు ఎంతలా మారారో అర్థమవుతుంది. ఆ మార్పునకు ఒక్కోసారి మీరే ఆశ్చర్యపోతారని చెప్పారు. తాను అర్థంచేసుకునే భాగస్వామి గురించి మాత్రమే మాట్లాడినట్లు తెలిపారు.ప్రస్తుతం రష్మిక వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయుష్మాన్ ఖురానాతో కలిసి 'థామా' అనే హారర్ కామెడీలో నటిస్తున్నారు. దీనితో పాటు- 'ది గర్ల్ రైడ్‌తో సిద్ధమవుతు న్నారు. తాజాగా 'మైసా' అనే చిత్రాన్ని కూడా ప్రకటించారు అలాగే అట్లీ- అల్లు అర్జున్ సినిమాలోనూ ఈ అమ్మడు కనిపించనున్నట్లు- వార్తలు వస్తున్నాయి.





# అది సెన్సార్ వాళ్ల సెన్స్ లేని పని

## ఆ కిస్ సీన్ డిలీట్ చేయడం ఏంటి?

డీసీ యూనివర్స్ లో సూపర్ మ్యాన్ సిరీస్ సినిమాలకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఎన్నో ఎళ్లుగా ప్రేక్షకులను అలరిస్తూ బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన ఈ సిరీస్ లో తాజాగా సూపర్ మ్యాన్ మూవీ వచ్చింది. ఈ యూనివర్స్‌లోని సినిమా ఫ్రాంచైజీలకు కొత్త వెర్షన్ గా ఈ సినిమా రూపొందింది.

ఇక ఈ సూపర్ హీరో మూవీ సూపర్ మ్యాన్ సినిమా శుక్రవారం థియేటర్లలో రిలీజైంది. డేవిడ్ కొరెన్స్ వెట్-రెచెల్ ప్రధాన కీలక పాత్రలో నటించిన ఈ సినిమా థియేటర్లలో ప్రేక్షకులను అలరిస్తుంది. అయితే తాజాగా సినిమాలోని ఓ సన్నివేశాన్ని డిలీట్ చేయడంపై బాలీవుడ్ నటి శ్రేయా ధన్వంతరి ఆగ్రహం వ్యక్తం చేశారు. సెన్సార్ బోర్డు ఈ సినిమాలో 33 సెకన్ల కిస్ సీన్ ను తొలగించడాన్ని ఆమె తప్పు బట్టారు.

ఇది అర్థం పర్థం లేని చర్య అని శ్రేయా అన్నారు. ఇలాంటి చర్యల వల్ల ప్రేక్షకులకు సినిమాలు చూడాలనే ఆసక్తి తగ్గిపోతుంది అని తెలిపారు. సూపర్ మ్యాన్ లో 33 సెకన్ల ముద్దు సీన్ ను సెన్సార్ తీసేసింది. ఇదేం చర్య. ప్రేక్షకులు థియేటర్లకు వెళ్లి సినిమాలు చూడాలనే సెన్సార్ వాళ్లు కోరుకుంటారు. అలాగే పైరసీలను ప్రోత్సహించకండి అని చెబుతారు. కానీ బోర్డు వాళ్లు మాత్రం ఇలాంటి అర్థం లేని పనులు చేస్తారు. అసలు వాళ్ల ఉద్దేశ్యం ఏంటో నాకు అస్సలు అర్థం అవ్వడం లేదు. ఇలాంటి చేస్తూనే థియేటర్ లో సినిమా చూడాల్సిన అనుభూతిని దెబ్బతీస్తున్నారు. సినిమా చూసే ఆడియెన్స్ కు స్వేచ్ఛనివ్వాలి. మా డబ్బులు, సమయం వెచ్చించి మేం ఏం చూడాలి అనుకుంటున్నామో మమ్మల్ని డిసైడ్ చేసుకోనివ్వండి. ఇదొక హాస్యాస్పదమైన చర్య. మూవీ చూసేందుకు థియేటర్ అనేది ఉత్తమమైన మార్గం. ఆడియెన్స్ ను చిన్న పిల్లల్లాగా భావించి, థియేటర్ లో చూసామన్న ఫీలింగ్ కలగకుండా చేస్తున్నారు. అని శ్రేయా ధన్వంతరి ఆమె ఇన్ స్టాగ్రామ్ స్టోరీ లో పోస్ట్ షేర్ చేశారు. కాగా శ్రేయా ధన్వంతరి ది ఫ్యామిలీ మ్యాన్, గన్స్ అండ్ గులాబ్స్ లాంటి వెబ్ సిరీస్ ల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.



# పుష్పలో రష్మిక లాంటి రోల్స్ చేయాలనుంది

## కన్నడ నటి సప్తమీ గౌడ వెల్లడి

కన్నడ నుంచి టాలీవుడ్‌కి అందాల భామలు వరుసగా ఎంట్రీ ఇస్తూనే ఉన్నారు. సౌందర్య తర్వాత ఆ ట్రెండ్ తగ్గలేదు. నటనతో, గ్లామర్‌తో ఆకట్టుకుంటూ ఇక్కడ తమ సత్తా చాటుతున్నారు. అనుష్క,పూజాహెగ్డే రష్మిక మందన్న లాంటివారు ముందంజలో ఉండగా, పలు కొత్త హీరోయిలు కూడా టాలీవుడ్‌కి అడుగుపెడుతున్నారు. ఇటీవలి కాలంలో కన్నడ ఇండస్ట్రీ నుంచి పాన్ ఇండియా సినిమాలు వస్తుండటంతో, ఆ చిత్రాల్లో నటించిన హీరోయిన్లకు మిగతా భాషల నుంచి అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో భాగంగా 'కాంతార' ద్వారా సప్తమీ గౌడ తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించుకుంది. అయితే 'కాంతార' లాంటి హిట్ అందుకున్న తర్వాత ఏ హీరోయిన్ అయినా వరుస సినిమాలతో ధూసుకుపోతారు కానీ.. సప్తమీ మాత్రం 'కాంతార' తర్వాత ఎక్కువ సినిమాల్లో కనిపించలేదు. అయితే దీనికి స్పష్టమైన కారణం ఉన్నట్లు చెప్పుకొచ్చింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ' 'కాంతార' తర్వాత అదే తరహా పాత్రలు నా ముందుకు వచ్చాయి. రొటీన్‌గా అవే పాత్రలు చేయడం ఇష్టం లేక మంచి పాత్రల కోసం వెయిట్ చేశాను. ముక్కు పుడకలు పెట్టుకోవడం.. గ్రామీణ యువతిగా కనిపించడం.. డైలాగ్స్ లేకపోవడం, సినిమాలో క్యారెక్టర్ సరిగా లేకపోవడం వల్ల నేను సినిమాలు ఒప్పుకోలేదు. మంచి పాత్రల కోసం వెయిట్ చేయడం వల్ల ఎక్కువ సినిమాల్లో నటించలేకపోయాను. మిగతా హీరోయిన్లతో నాకు స్క్రీన్ స్పేస్ లేదు.. ప్రజెంట్ తెలుగులో మరో రెండు సినిమాల్లో నటిస్తున్నాను. మరిన్ని అవకాశాలు వస్తాయని నమ్ముతున్న. పుష్ప మూవీలో రష్మిక మందన్నకు దక్కిన లాంటి రోల్స్ వస్తే బాగుంటుందని వెయిట్ చేస్తున్నా' అని చెప్పారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463